జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 270 విశాఖపట్నం | బుధవారం 16 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# మళ్లీ బాక్సైట్ ఫైట్..!



**ఈసారి లేటరైట్ ముసుగులో తవ్వకాలు!**
**అన్‌రాక్‌లో ఉత్పత్తి ప్రారంభానికి సన్నాహాలు**
**విశాఖ జిల్లా సరుగుడులో మేలిరకం లేటరైట్**
**సాంకేతికంగా అది లోగ్రేడ్ బాక్సైట్**
**కానీ... లేటరైట్ పేరుతో ప్రచారం**
**'పెద్దల' బినామీలకు మైనింగ్ పర్మిషన్?**
**రవాణా కోసం బైపాస్ నిర్మాణ ప్రతిపాదనలు**
**ఒడిశా నుంచీ బాక్సైట్ దిగుమతికి ప్రయత్నాలు**
**కంపెనీ కోసం కొత్త రైలు మార్గమూ నిర్మాణం?**

**బాక్సైట్ పేరెత్తితే గిరిజనులు భగ్గుమంటారు. మరో ఉద్యమం మొదలవుతుంది. అందుకే...రూటు మార్చారు. 'లో గ్రేడ్ బాక్సైట్' తవ్వకాలకు రంగం సిద్ధం చేసి... దానికే 'లేటరైట్' ముసుగు వేస్తున్నారు. విశాఖ 'అన్‌రాక్'లో ఉత్పత్తి ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. వైఎస్ హయాంలో ఆగిన వివాదం... ఇప్పుడు మళ్లీ మరో రూపంలో మొదలవుతోంది.**

విశాఖపట్నం, జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: అన్‌రాక్ అల్యూమినియం లిమిటెడ్(ఏఏఎల్) కంపెనీలో ఉత్పత్తి ప్రారంభించడానికి యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది. అల్యూమినియం తయారీకి అవసరమైన ముడి ఖనిజం బాక్సైట్‌ను పొరుగునున్న ఒడిశా నుంచి తీసుకురావాలని యత్నిస్తోంది. దాంతోపాటు విశాఖ జిల్లా నాతవరం మండలం సరుగుడు ప్రాంతంలోని మేలు రకం లేటరైట్ ఖనిజాన్ని కూడా తీసుకోనున్నట్టు తెలిసింది. ఒడిశా నుంచి ముడి ఖనిజం దిగుమతికి, ఉత్పత్తుల ఎగుమతికి కశింకోట మండలం బయ్యవరం నుంచి కంపెనీ వరకు రైల్వే ట్రాక్ వేయనున్నట్టు సమాచారం. మరోవైపు కంపెనీలో ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో ఆరుగురిని నియమించారని, వీరి కోసం కొత్తగా కార్లు కొనుగోలు చేశారని తెలిసింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పెన్నా సిమెంట్స్ ప్రతాపరెడ్డి ప్రధాన భాగస్వామ్యంతో విశాఖ జిల్లా మాకవరపాలెం మండలం రాచపల్లిలో సుమారు రూ.6 వేల కోట్లతో ఏఏఎల్‌ను ఏర్పాటుచేశారు. ఈ కంపెనీలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని రస్ అల్ ఖైమా అనే దేశం కూడా పెట్టుబడి పెట్టి వాటాదారుగా ఒప్పందం చేసుకుంది. బాక్సైట్ కోసం అప్పట్లో ఏపీఎండీసీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం ఏపీఎండీసీ...చింతపల్లి, గూడెంకొత్తవీధి రిజర్వు ఫారెస్టులో బాక్సైట్ ఖనిజాన్ని తవ్వి, అన్‌రాక్ కంపెనీకి సరఫరా చేయాలి. ఈ ఒప్పందంపై అప్పట్లో తీవ్ర దుమారం రేగడం, గిరిజనులు, ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో బాక్సైట్ తవ్వకాలకు బ్రేకులు పడి, అన్‌రాక్‌లో ఉత్పత్తి ప్రారంభం కాలేదు. కంపెనీ నిర్మాణానికి తీసుకున్న రుణానికి వాయిదాలు చెల్లించే ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో ఎస్‌బీఐ(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) అటాచ్‌మెంట్ నోటీస్ ఇచ్చింది. మరోవైపు కంపెనీలో పెట్టుబడులు పెట్టిన రస్–అల్–ఖైమా ప్రభుత్వం నష్టపరిహారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్బిట్రేషన్‌కు వెళ్లింది.

# జులై మొదటి వారంలో ఇంటర్ పరీక్షలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ఏపీలో కరోనా సెకండ్ వేవ్ తగ్గుముఖం పడుతోందని, క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ అన్నారు. పరీక్షలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇంటర్ పరీక్షలు బహుశా జులై మొదటివారంలో జరగొచ్చని వెల్లడించారు. జులై చివరి వారంలో టెన్త్ క్లాస్ పరీక్షలు నిర్వహించేందుకు అవకాశం ఉందని తెలిపారు. జులైలో పరీక్షలు నిర్వహించలేకపోతే ఇక అవకాశం (మిగతా 2లో..)



## పకడ్బందీ ప్రణాళికతో కరోనాకు చెక్

**వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని**

అమరావతి,జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: భవిష్యత్తులో కరోనాకు చెక్ పెట్టేందుకు పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తామని.. ఎలాంటి క్లిష్ట పరిస్థితులనైనా అధిగమించేలా ఏర్పాట్లుచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. థర్డ్ వేవ్ వార్తలు వస్తున్న నేపథ్యంలో చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు పీడియాట్రిక్ విభాగంలో మౌలిక వసతులు ఏర్పాటు.. చిన్న పిల్లల వైద్యులను నియమించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లుచేయాలన్నారు. కోవిడ్ నియంత్రణకు ఏర్పాటైన మంత్రులతో కూడిన కమిటీ ఏపీఐఐసీ భవనంలో మంగళవారం సమావేశమైంది. మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్, సీదిరి అప్పలరాజు, కురసాల కన్నబాబుతో పాటు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆరోగ్య శాఖ అధికారులు ఇందులో పాల్గొన్నారు.

# సీఎంతో 2008 డీఎస్సీ అభ్యర్థుల భేటీ

**సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియామకంపై కృతజ్ఞతలు**



అమరావతి,జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: 2008 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులు మంగళవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. తమను సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియమించేందుకు ఆమోదం తెలిపిన సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు పాల్గొన్నారు.

**మా కలలను సీఎం నిజం చేశారు**

అనంతరం డీఎస్సీ అభ్యర్థులు మీడియాతో మాట్లాడుతూ.. 2,193 మంది అభ్యర్థుల కుటుంబాల్లో సీఎం జగన్ వెలుగులు నింపారన్నారు. తమ సమస్య పరిష్కారమయ్యేలా కృషిచేసిన అందరికీ ధన్యవాదాలని బీఈడీ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు పిల్లా వెలుగు జ్యోతి అన్నారు. 13 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన తమకు న్యాయం చేసి తమ కలను నిజం చేసిన సీఎంకు, ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని విశాఖకు చెందిన సంధ్య అన్నారు.

# పెట్రో సెజ్‌పై చర్చలు.. నేడు ఢిల్లీకి మేకపాటి



అమరావతి, జూన్ 1 : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. అక్కడ పెట్రోలియం శాఖ మంత్రి, ఇతర ఉన్నతాధికారులను ఆయన కలిసి కాకినాడ పెట్రో కెమికల్ సెజ్ విషయమై చర్చించనున్నారు. వయబులిటీ గ్యాప్ ఫండింగ్ వ్యవహారం తేలితేనే గానీ ఈ సెజ్ విషయం ఒక కొలిక్కి వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన ఈ సెజ్ గురించి గత ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక ప్రస్తుత ప్రభుత్వం పలుమార్లు ప్రధాని మోదీ, కేంద్రం దృష్టికి తీసుకెళ్లాయి. కాకినాడ సమీపంలో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(హెచ్‌పీసీఎల్), గ్యాస్ అ?థారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(గెయిల్) కలిసి రూ.32వేల కోట్ల పెట్టుబడితో పెట్రో కెమికల్ రిఫైనరీ ఏర్పాటు చేయాల్సి ఉంది. దీనికి ఈ రెండు కంపెనీలు సిద్ధంగానే ఉన్నా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. దాదాపు రూ.3వేల కోట్ల వరకూ ఫండింగ్ అసవరమని, అది రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తామంటే పెట్రో సెజ్‌పై ముందడుగు పడుతుందని కేంద్రం చెబుతోంది. అయితే పునర్విభజన చట్టం ప్రకారం ఆ మొత్తం కూడా కేంద్రమే భరించాలని రాష్ట్రం కోరుతోంది. మరోవైపు ఈ ఫండింగ్ అంత భారీ మొత్తం లో ఉండదన్న వాదన తెరపైకి రావడంతో సుమారు రూ.2వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని హెచ్‌పీసీఎల్–గెయిల్ తేల్చిచెప్పాయి. ఈ మొత్తం ఎవరు భరించాలన్న అంశంపైనే పెట్రో సెజ్ రాక ఆధారపడి ఉంటుందంటున్నారు.



స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేద్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేద్కరిజం. అంబేద్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3.స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4.స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# మోడీ వర్సెస్ ప్రశాంత్ కిషోర్





రాజకీయ వ్యూహకర్త గా తాను తప్పుకుంటున్నట్టు ప్రకటించిన ప్రశాంత్ కిశోర్ తన కొత్త పాత్రలో నెమ్మదిగా కుదురుకుంటున్నారు. అడుగు తీసి బయట పెట్టాలంటే ఒప్పందం కుదుర్చుకున్న రాజకీయ పార్టీలు గతంలో పీకేకి కోట్ల రూపాయలు వెచ్చించేవి. కానీ ఇప్పుడు తన సేవలను ఉచితంగా, ఉదారంగా అందచేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. సొంత ఖర్చుటతో దేశ రాజకీయ చిత్రంలో మరో మార్పును ఆవిష్కరించాలని ప్రయత్నిస్తున్నారు. తద్వారా చరిత్రలో స్థానంతోపాటు రాజకీయంగా తన కెరియర్ కు పటిష్ఠమైన పునాదులు వేసుకోవాలని యోచిస్తున్నారు. ప్రధాని మోడీని గద్దె దించి విపక్షాలను పీఠమెక్కించాలనేది ప్రశాంత్ కిశోర్ ఆలోచన. అయితే వ్యూహకర్తగా మాత్రం కాదు. వివిధ పార్టీలకు రాష్ట్రాల్లో సర్వీసును తాను నెలకొల్పిన 'ఐ' ప్యాక్ సంస్థ చూసుకుంటుంది. తాను మాత్రం రాజకీయ పార్టీల మధ్య అనధికార సమన్వయ కర్త పాత్రను పోషించేందుకు ప్రశాంత్ కిశోర్ ఉవ్విళ్లూరుతున్నారు. ఎత్తుగడలు ఎలా ఉన్నప్పటికీ పీకే కదలికలు బీజేపీకి తలపోటు తెప్పిస్తున్నాయి. అసలేం జరిగింది? ఎందుకు ఇంతగా కేంద్రంపై పీకే కక్ష గట్టారనే చర్చ బీజేపీలో పెద్ద ఎత్తున సాగుతోంది. ప్రశాంత్ కిశోర్ ను దేశ రాజకీయాలకు పరిచయం చేసింది నరేంద్రమోడీనే. అతనిలోని నైపుణ్యాన్ని గుర్తించి గుజరాత్ లో ప్రభుత్వ పరమైన బాధ్యతలు అప్పగించి ఒక అస్త్రంగా రాటు దేలడానికి వేదిక కల్పించారు మోడీ. 2012 గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో మోడీ గెలుపు వెనక కీలక పాత్రధారిగా నిలిచారు. అయితే అప్పటికి ప్రశాంత్ కిశోర్ పేరు దేశానికి పెద్దగా తెలియదు. 2014లో మోడీ ప్రధానమంత్రి అభ్యర్థిగా బరిలోకి దిగినప్పుడు పీకే తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. దేశ విదేశాల్లోని రాజకీయ వ్యూహాలను, పొలిటికల్ ఇమేజ్ బిల్డింగ్ ఎత్తుగడలను దేశీయ పద్ధతులకు మేళవించి మోడీని లార్జర్ దేన్ లైఫ్ పొలిటిషియన్ గా ప్రజల ముందు ఆవిష్కరించారు. అనితర సాధ్యమైన గెలుపు తర్వాత జాతీయంగా తనకు కీలకమైన బాధ్యతలు ప్రధాని మోడీ అప్పగిస్తారని ప్రశాంత్ కిశోర్ భావించారు. కానీ అది నెరవేరలేదు. తనకు అనుంగు సహచరుడు, విశ్వాసపాత్రుడు అయిన అమిత్ షా కు బీజేపీ అధ్యక్ష పదవితోపాటు వ్యూహరచనలోనూ పెద్ద పీట లభించింది. అమిత్ షా, ప్రశాంత్ కిశోర్ ల మధ్య గుజరాత్ ఎన్నికల్లోనే విభేదాలున్నాయనేది పార్టీ అంతర్గత సమాచారం. మోడీ వద్ద షా హవా సర్వంసహా చెలామణి కావడంతో ప్రధానికి దూరం కావాల్సి వచ్చిందంటు న్నారు. ఆ తర్వాతనే రాజకీయ నైపుణ్యాలతో వివిధ రాష్ట్రాలలోని పార్టీలకు సేవలందించి స్వతంత్ర వ్యూహకర్తగా తనను తాను మలచుకున్నారు. ఇప్పుడు తన పరిధిని మరింతగా విస్తరించుకుంటున్నారు. పార్టీలకు సేవలందించే బదులు తానే రంగంలోకి దిగి, అందరినీ కూడగట్టి మోడిని గద్దె దించాలని ప్రశాంత్ కిశోర్ పావులు కదుపుతున్నారు. వివిధ రాష్ట్రాల్లో పెద్ద పార్టీలుగా ఉన్న తృణమూల్ కాంగ్రెసు, ఎన్సీపీ, డీఎంకే ఇప్పటికే ప్రశాంత్ కిశోర్ ఆలోచనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వామపక్షాలు ఎటూ మద్దతు పలుకుతాయి. కాంగ్రెసు పార్టీ కి రాహుల్ గాంధీ అధ్యక్షుడు కావడమే కాకుండా ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే 'ఐ' ప్యాక్ సేవలు అందించడానికి సిద్ధమవుతోంది. టీఆర్ఎస్, వైసీపీ, కర్ణాటకలోని జెడిఎస్ లను కూడా మోడీ వ్యతిరేక వేదికపైకి తీసుకురావాలనేది ప్రశాంత్ కిశోర్ ఆలోచనగా చెబుతున్నారు. అయితే ఇక్కడే పీకే టీమ్ కొన్ని సమస్యలు ఎదుర్కొంటోంది. బీజేపీకి వ్యతిరేకంగా జట్టు కట్టడానికి జగన్ మోహన్ రెడ్డి సిద్ధంగా లేరు. కాంగ్రెసుతో కూడిన కూటమికి మద్దతు పలకడం అసాధ్యమని ఇప్పటికే వైసీపీ వర్గాలు తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇక టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎవరి మాటా వినే రకం కాదు. పీకే వంటి వ్యూహకర్త చెప్పినట్లు నడుచుకుంటారనుకోవడం భ్రమే. స్వతంత్ర శైలి, వైఖరితోనే టీఆర్ఎస్ నిర్ణయాలు తీసుకుంటుంది. కర్ణాటకలో జేడీఎస్ అస్తిత్వ సమస్యలు ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో పరిమిత ప్రాంతాల్లో అయినా పట్టు నిలబడితే చాలనుకుంటోంది. జాతీయంగా తమ పార్టీ పెద్దగా భూమిక పోషించగలదని ఆ పార్టీ నేతలే నమ్మడం లేదు. ఈ పరిస్థితుల్లో దక్షిణాది ప్రశాంత్ కిశోర్ స్ట్రాటజీలో భాగం కావడమనేది చాలా కీలకమే కాదు, సంక్లిష్టమనే చెప్పాలి. ఐ ప్యాక్ సంస్థ ఆర్థికంగా ఇప్పటికే పటిష్ఠంగా మారింది. తమకు సేవలందిస్తే చాలు వందల కోట్ల రూపాయలు గుమ్మరించడానికి రాజకీయ పక్షాలు సిద్ధంగా ఉన్నాయి. కానీ ప్రశాంత్ కిశోర్ కు వాస్తవాలు తెలుసు. వ్యూహకర్తగా తన పాత్ర రాజకీయాలను మొత్తంగా ప్రభావితం చేసి మలుపు తిప్పలేదు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నచోట్ల మరింత బలోపేతం చేయడానికి వ్యూహాలు పనిచేస్తాయి. పోటాపోటీ వాతావరణం ఉన్న రాష్ట్రాల్లో మాత్రం ఎడ్జ్ సాధించడానికి తమ క్లైయింట్ కు ఉపకరిస్తాయి. సాధారణంగా మీడియా సైతం ఇదే పాత్ర పోషిస్తూ ఉంటుంది. అనుకూలంగా ఉన్న పార్టీల తరఫున పనిచేసే మీడియా మరింతగా ఆ పార్టీ బలపడానికి తోడ్పడుతుంది. తాము మద్దతునిచ్చే పార్టీ బలహీనంగా ఉన్నచోట్ల మీడియా ప్రజలను ప్రభావితం చేయలేదు. ఈ సూత్రం బాగా తెలిసిన వాడు కావడం వల్లే వివిధ రాష్ట్రాలలో బలమైన పార్టీలను సమీకరించడం ద్వారానే మోడీకి చెక్ పెట్టడం సాధ్యమవుతుందని ప్రశాంత్ కిశోర్ బావిస్తున్నారు. ఇటీవలి కాలంలో ఐ ప్యాక్ దేశ వ్యాప్తంగా నిర్వహించిన సర్వేల్లో మోడీ వ్యతిరేక పవనాలు బలంగా ఉన్నట్లు గుర్తించింది. దానిని ఆసరాగా చేసుకుంటూ ఉచితంగా, ఉదారంగా సేవలు అందించడానికి ఐ ప్యాక్, పీకే సిద్ధమవుతున్నారు. 1977, 1989, 1996 నాటి రాజకీయ వాతావరణం ప్రస్తుతం దేశంలో నెలకొంటోందనేది పీకే అంచనా. కలగూరగంపగా అయినా ప్రతిపక్షాలు కలిస్తే ప్రత్యామ్నాయం సాధ్యమవుతుందనేది ప్రశాంత్ కిశోర్ వాదన

# సోనూ సూద్ కు చంద్రగ్రహణం



విజయవాడ, జూన్ 15, :వీస్తున్న గాలిని గమనించి తెర చాప వేసి రాజకీయ నావను తనకు అనుకూలంగా నడపటంలో చంద్రబాబు నాయుడిని మించిన వారు లేరు. ప్రతికూల పరిస్థితులను సైతం తనకు అనుగుణంగా మలచుకోవడంలో దిట్ట. ఆ వ్యూహ చాతుర్యమే తనకు మూడు సార్లు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. సందర్భాన్ని బట్టి ఇతరుల బలాన్ని సైతం తనతో కలుపుకుని చక్రం తిప్పి విజయం సాధించగలరు. తిమ్మిని బమ్మిని చేయగల రాజకీయవేత్తగా నూటికి నూరు మార్కులు సాధిస్తారు. అయితే ప్రతి సందర్భాన్ని రాజకీయ కోణంలోనే చూడటంతోనే చిక్కు వచ్చి పడుతుంది. తాజాగా సినీ నటుడు సోనూ సూద్ అందిస్తున్న సేవలు ఆయన దృష్టిలో పడ్డాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా సేవల్లో ఏ నాయకుడికి, అధికారికి రానంత పేరు ప్రఖ్యాతులు సోనూ ఖాతాలో పడ్డాయి. సేవల విషయంలో ముఖ్యమంత్రులు సైతం ఆయన ముందు దిగదుడుపుగానే మిగిలిపోయారు. వలస కూలీల తరలింపు, కరోనా బాధితులకు సర్వీసు విషయంలో తన ఆస్తులన్నిటినీ పణంగా పెట్టాడు. ఈ క్రెడిట్ లో తాను భాగమవుతానంటూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు తాజాగా ప్రతిపాదించారు. తెలిసో తెలియకో చంద్రబాబు నాయుడి స్నేహహస్తం అందుకుంటే అంతే సంగతులు. ఆయనతో భాగస్వామిగా మారితే తర్వాత విచారించడానికి కూడా సోనూకు ఇక ఏమీ మిగలదంటున్నారు రాజకీయ విమర్శకులు. సహాయక చర్యలు కూడా రాజకీయ మయంగా మారిపోయే అవకాశం ఉంది. మంచికి పోతే చెడు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఎడ్డెమంటే తెడ్డెమనే తీరు. ప్రతిపక్ష నాయకుడు చేసే ప్రతి చర్యనూ విమర్శిస్తుంది అధికార పార్టీ. ప్రభుత్వం చేసే ప్రతిపనిపైనా మంచి చెడ్డలతో సంబంధం లేకుండా యాగీ చేస్తుంది తెలుగుదేశం. రాష్ట్రంలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలన్నా, సేవలు అందించాలన్నా ఒకటికి రెండు సార్లు పునరాలోచన చేసుకోవాల్సిన పరిస్థితి. ఇటీవల ఆనందయ్య మందు విషయంలోనూ నానా యాగీ సాగింది. రాష్ట్ర రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేని సోనూ సూద్ మానవతా కారణాలతో తన ఆర్థిక శక్తికి మించి కరోనా బాధితులకు సహాయం చేస్తున్నారు. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి అంశంపైనా స్పందిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ వ్యవస్థీ కృతమైన ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు సైతం ఇంత మంచిపేరు తెచ్చుకోలేకపోతున్నాయి. సోనూ కు పెరిగిన ఆదరణను గమనించి తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఇటీవల తాను నిర్వహించే వెబినార్ కు ఆహ్వానించారు. సోనూ పాల్గొన్నారు. ఆయనతో కలిపి పనిచేస్తానంటూ చంద్రబాబు ఈ సందర్భంగా ప్రతిపాదించారు. సోనూ ఇప్పటికే తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు, ప్రజలు ఆయనకు సహకరిస్తున్నారు. తెలుగుదేశం ముద్ర పడితే ఆయన సేవలకు ఆటంకం కలుగుతుంది. చంద్రబాబు నాయుడి ప్రచార యావలో అసలు విషయం పక్కదారి పడుతుంది. వైసీపీ ప్రభుత్వం కూడా వ్యతిరేక భావనతో సోనూ సేవలకు ఆటంకాలు కల్పించినా ఆశ్చర్యపోనవసరం లేదు. చంద్రబాబు నాయుడు రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేస్తారనేది నిజం. అందులో ఎక్కువ భాగం రాజకీయాలు, ప్రచారానికే కేటాయిస్తారు. పుష్కరాల వంటి పవిత్ర సందర్భాలనూ తన ఇమేజ్ బిల్డప్ కోసం వాడుకుని విషాద సంఘటనలు చోటు చేసుకోవడానికి కారణమయ్యారు. సినీ దర్శకుడు రాజమౌళి బాహుబలి సినిమా కోసం మాహిష్మతి పేరిట గ్రాఫిక్ సామ్రాజ్యాన్ని సృష్టించారు. ఆ అద్భుతానికి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. అమరావతి కలను ప్రజల ముందు ఆవిష్కరించడానికి, అరచేతిలో స్వర్గం చూపించడానికి రాజమౌళిని సైతం చంద్రబాబు ఆశ్రయించారు. రాజధానికి డిజైన్లు ఇవ్వమని కోరారు. నిజానికి అతనిచ్చే డిజైన్లు వినియోగించడం సాధ్యం కాదని చంద్రబాబుకు తెలుసు. కానీ రాజమౌళికి ప్రజల్లో ఉన్న క్రేజ్ ను ఎన్ క్యాష్ చేసుకోవడానికే ఈ రాజకీయం. ప్రజలకు అమరావతి పేరిట అద్భుతం రాబోతుందనే భ్రమలు కల్పించడం అంతర్గత ఉద్దేశం. మూడు నెలల లోపుగానే రాజమౌళి తన ఆలోచనలను ప్రభుత్వానికి అందించారు. కానీ అవేమై పోయాయో తెలియదు. మూడేళ్ల తర్వాత చంద్రబాబు పదవి దిగిపోయారు. తాత్కాలిక రాజకీయ అవసరాలకోసం వాడుకోవడం మినహా శాశ్వతంగా వారి సేవలను సార్థకం చేసుకుందామనే ఆలోచన చంద్రబాబుకు ఉండదు. ఇప్పుడు సోనూ సూద్ కు ఉన్న పేరు ప్రతిష్టలు రాజకీయంగా తనకు ఉపయోగడపడతాయనే ఉద్దేశంతో ఆయనతో కలిసి పనిచేస్తామంటున్నారు. సోనూ కు ఉన్న పేరులో వాటా కోసమే ఈ తాపత్రయం. తెలుగుదేశం పార్టీ కి పటిష్టమైన నిర్మాణం ఉంది. సోనూతో చేతులు కలిపి, అతని మీద ఆధారపడి సేవలందించాల్సిన పరిస్థితి లేదు. లక్షల మంది కార్యకర్తలతో చంద్రబాబు తన పని తాను చేసుకుంటూ పోవచ్చు. సోనూ సూద్ రాజకీయాలకు అతీతంగా, ఎటువంటి ప్రయోజనం ఆశించకుండా పని చేసుకుంటూ పోతున్నాడు. టీడీపీ అందించే ప్రతి సేవకూ భవిష్యత్తులో ప్రజల నుంచి ప్రయోజనం కోరుకుంటుంది. ఇవి రెండు పరస్పర భిన్నమైన మార్గాలు. అందువల్ల సోనూ సూద్ ను అతని దారిలో అతనిని వదిలేయడం మంచిది. నిజానికి తెలుగు రాష్ట్రాల్లో ఇతర రాజకీయ పార్టీలతో పోలిస్తే కరోనా సందర్భంగా టీడీపీ ఎంతో కొంత సేవలు చేస్తున్న మాట నిజం. అదే బాటను మరింత విస్తరించుకోవచ్చు. సోనూ సూద్ తో చేతులు కలపడం, భాగస్వామ్యం వహించడం అంటే విమర్శలను తలకెత్తుకోవాల్సి వస్తుంది. తెలుగు రాష్ట్రాలకు చెందనప్పటికీ ప్రజలకు మానవతా సాయం చేస్తున్న సోనూకు సీనియర్ రాజకీయ వేత్తగా చంద్రబాబు నాయుడి ప్రశంస, అభినందన, ప్రోత్సాహం చాలు. భాగస్వామ్యం, కలిసి పని చేయడం మాత్రం వద్దంటే వద్దు. అది ఇద్దరికీ చేటు తెస్తుంది. ముఖ్యంగా అసలు ఉద్దేశం పక్కదారి పడుతుంది.

## మ్మళ్లీ బాక్సైట్ ఫైట్..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ..: విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలకు వీలుకాని పరిస్థితి ఏర్పడడంతో అన్‌రాక్ కంపెనీ యాజమాన్యం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించింది. ఇతర ప్రాంతాల నుంచి ఖనిజాన్ని దిగుమతి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలని రెండేళ్లుగా ప్రయత్నిస్తోంది. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా దమన్‌జోడి ప్రాంతంలో ఉన్న బాక్సైట్ గనుల కోసం ఆ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో సంప్రదింపులు జరిపినా, ఫలితం లేకపోయింది. ఏపీలో తమకు అనుకూలమైన ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఒడిశా నుంచి బాక్సైట్ ఖనిజాన్ని దిగుమతి చేసుకోడానికి మళ్లీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

2018లో అక్కడ మైనింగ్‌కు బ్రేక్..

విశాఖ జిల్లా నాతవరం మండలం సరుగుడు ప్రాంతంలో లేటరైట్ నిక్షేపాలు ఉన్నాయి. గతంలో ఇక్కడ గిరిజనుల పేరుతో మైనింగ్ అనుమతులు పొంది, ఖనిజం తవ్వకాలు చేపట్టినా, 2018లో ఇక్కడ మైనింగ్ నిలిపివేశారు. తరువాత వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ పెద్దల సహకారం (బినామీలుగా)తో స్థానిక నేతలు లేటరైట్ మైనింగ్‌కు దరఖాస్తు చేశారు. దీనిపై జాయింట్ కలెక్టర్ ఒకరు వెళ్లి సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. రిజర్వు ఫారెస్టులో లేటరైట్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం కుదరదని డివిజన్ స్థాయి అధికారి ఒకరు వ్యతిరేకించినట్టు తెలిసింది. ఏదేమైనా లేటరైట్ తవ్వకాలకు గ్రీన్‌సిగ్నల్ వస్తుందని సదరు దరఖాస్తుదారులు చెబుతున్నారు. సరుగుడు రిజర్వు ఫారెస్టు ప్రాంతంలోని సుందరకోట పంచాయతీ అసనగిరి, సిరిపురం గ్రామాల్లో లేటరైట్ గనులు ఉన్నాయి. అల్యూమినియం తయారీకి పీహెచ్-70 ఉన్న బాక్సైట్ వినియోగిస్తారు. అయితే సరుగుడులో లభించే లేటరైట్‌లో పీహెచ్-60 ఉందని, అందువల్ల దీనిని లో గ్రేడ్ బాక్సైట్‌గా పరిగణిస్తారని గనుల శాఖ రిటైర్డు అధికారి ఒకరు తెలిపారు. దీనిని బాక్సైట్‌గా పరిగణిస్తే వ్యతిరేకత వస్తుందన్న ఉద్దేశంతో 'లేటరైట్'గానే చెబుతారని పేర్కొన్నారు.

అనుమతులు రాగానే..

సరుగుడు ప్రాంతంలో లేటరైట్ తవ్వకాలకు అనుమతులు వచ్చిన వెంటనే అన్‌రాక్ కంపెనీలో ఉత్పత్తి ప్రారంభించాలని యోచిస్తున్న యాజమాన్యం...కొద్దిరోజుల నుంచి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. సరుగుడు ప్రాంతం నుంచి అన్‌రాక్ కంపెనీకి ముడి ఖనిజం రవాణా చేసే మార్గం(నాతవరం)లో బైపాస్ రోడ్డు నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినట్టు సమాచారం. అలాగే, కంపెనీకి ఒడిశా నుంచి ముడిఖనిజం రవాణాకు, కంపెనీలో తయారైన ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి కొత్తగా రైల్వే ట్రాక్ నిర్మించనున్నట్టు తెలిసింది. హౌరా-చెన్నై మెయిన్ లైన్‌లో కశింకోట మండలం బయ్యవరం స్టేషన్ నుంచి అన్‌రాక్ కంపెనీ వరకు రైలు మార్గం నిర్మాణం కోసం ఇటీవల ఏలేరు కాలువ వెంబడి సర్వే చేసినట్టు సమాచారం.

ఇంటర్వ్యూలు..నియామకాలు

అన్‌రాక్ కంపెనీలో ఉత్పత్తి ప్రారంభానికి చకాచకా ఏర్పాట్లు చేస్తున్నట్టు లోపల జరుగుతున్న పరిమాణాలను బట్టి తెలుస్తోంది. వివిధ పోస్టుల భర్తీ కోసం కొద్దిరోజుల క్రితం సుమారు 350 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగా 200 మంది కూలీలను తీసుకున్నారు. అల్యూమినియం పరిశ్రమలో అనుభవం ఉన్న సుమారు 150 మందిని కంపెనీలో చేర్చుకున్నట్టు సమాచారం. అలాగే, ఆరుగురు ఉన్నతస్థాయి ఉద్యోగులు నియమితులయ్యారని, వీరి కోసం కొత్తగా ఆరు కార్లు కంపెనీకి వచ్చాయని చెబుతున్నారు.

## జులై మొదటి వారంలో ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండదని భావిస్తున్నామని మంత్రి ఆదిమూలపు వ్యాఖ్యానించారు. అయితే, తాము కచ్చితంగా జులైలోనే పరీక్షలు పెడతామని చెప్పడంలేదని, అవకాశం ఉందని మాత్రమే చెబుతున్నామని వివరించారు. ప్రస్తుతం పరీక్షల నిర్వహణపై సమీక్షించుకుంటున్నామని తెలిపారు. పరీక్షలు రద్దు చేయడం అనేది తమకు ఎంతో సులభమైన పని అని, ఒక్క నిమిషంలో చేయగలమని తెలిపారు. కానీ తర్వాత పర్యవసానాల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేరళ, బీహార్ రాష్ట్రాలు విద్యార్థులకు పరీక్షలు జరిపాయని, చత్తీస్ గఢ్ కూడా పరీక్షలు జరుపుతోందని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని పరీక్షలు జరుపుతామని, కరోనా తప్పిస్తే పరీక్షలకు ఇంకేం అడ్డంకి ఉంటుందని మంత్రి ఆదిమూలపు సురేశ్ ప్రశ్నించారు.

## పకడ్బందీ ప్రణాళికతో కరోనాకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

జనావాసాలకు దగ్గర్లో హెల్త్ హబ్‌లు

ఏరియా ఆస్పత్రి మొదలుకుని బోధనాస్పత్రి వరకూ చిన్నారులకు వైద్యమందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆళ్ల నాని సూచిం చారు. పేదలందరికీ ఆరోగ్యశ్రీ కిందనే వైద్యం అందేలా చూడాలని, జనావాసాలకు సమీపంలో హెల్త్ హబ్‌లను ఏర్పాటుచేయాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిర్ణయమని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, రాష్ట్రంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని, ఐదేళ్లలోపు చిన్నారులున్న తల్లులు ఇబ్బంది పడకుండా వ్యాక్సిన్ వేసే ముందురోజే వారికి టోకెన్‌లు జారీచేయాలన్నారు.

## పురపాలక శాఖలో బదిలీలు

అమరావతి, జూన్ 15(: రాష్ట్రవ్యాప్తంగా పురపాలక శాఖలో పని చేస్తున్న పలువురు అధికారులను బదిలీ చేస్తూ ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి మంగళవారం ఆదేశాలిచ్చారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్‌గా పని చేస్తూ ప్రస్తుతం సెలవులో ఉన్న పి.నల్లనయ్యను జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ)గా, ఆయన స్థానంలో చిత్తూరు నగరాభివృద్ధి సంస్థ వీసీ సి.ఓబులేశును నియమించారు. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఓబులేశు స్థానంలో చిత్తూరు మున్సిపల్ కమిషనర్ పూర్తి అదనపు బాధ్యతలపై చిత్తూరు 'ఉడా' వీసీగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జీవీఎంసీలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ)గా ఉన్న కె.రమేశ్‌కుమార్‌ను అదే సంస్థ డీపీవోగా బదిలీ చేశారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎంవీడీ ఫణిరాం, అదే సంస్థలో డీపీవోగా ఉన్న బి.వెంకటరమణలను పరస్పరం మార్చారు.

# రాజద్రోహం కేసులో జడ్జి రామకృష్ణకు బెయిల్


JUDGE RAMA KRISHNA

అమరావతి, జూన్15(ప్రజాపాలన ప్రతినిధి):చిత్తూరు జిల్లాకు చెందిన జడ్జి రామకృష్ణ ఈ ఏడాది ఏప్రిల్ లో అరెస్టయిన సంగతి తెలిసిందే. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సీఎం జగన్‌పై ప్రజల్లో ద్వేషం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలపై రామకృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలోనే రిమాండ్ లో ఉన్న రామకృష్ణ బెయిల్ కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే ఆ పిటిషన్ పై విచారణ జరిపిన ఏపీ హైకోర్టు%రా%.జడ్జి రామకృష్ణకు రూ.50 వేల పూచీకత్తుతో పాటు, షరతులతో కూడిన బెయిల్ను మంజూరు చేసింది. విచారణాధికారికి జడ్జి రామకృష్ణ సహకరించాలని, ఈ కేసు అంశంపై మీడియాతో మాట్లాడవద్దని ఆదేశించింది. ఏప్రిల్ 12న ఓ టీవీ ఛానల్‌లో నిర్వహించిన చర్చలో రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదైంది. 'జగన్ మోహన్‌రెడ్డి కంసుడిలా తయారయ్యాడు. ఈ రాక్షసుడిని, రాక్షస పాలనను అంతం చేయడానికి.. నేను కృష్ణుడిగా భావించి.. నరకాసురుడు, కంసుడైనటువంటి జగన్‌మోహన్‌రెడ్డిని ఎప్పుడు శిక్షించాలా అని ఎదురు చూస్తున్నాను' అని రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో జడ్జి రామకృష్ణపై చిత్తూరు జిల్లా పీలేరుకు చెందిన జయరామచంద్రయ్య ఫిర్యాదు చేశారు. దీంతో, జడ్జి రామకృష్ణపై ఐపీసీ సెక్షన్ 124ఏ కింద పీలేరు పోలీసులు రాజద్రోహం కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం పీలేరు సబ్ జైలులో రామకృష్ణ రిమాండ్ లో ఉన్నారు. తాజాగా రామకృష్ణకు బెయిల్ మంజూరు కావడంతో ఆయన ఈ రోజో రేపో విడుదల కాబోతోన్నారు. ఈ కేసుకు సంబంధించి మాజీ అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదించారు.

# కష్ట కాలం ఎదురైన సంక్షేమ పథకాలు

## ఆగవు:నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి




నరసరావుపేట, జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ఎలాంటి కష్టకాలం ఎదురైన ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నాడని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.బతుకు బండి లాగడానికి ఇబ్బంది పడుతున్న డ్రైవర్ అన్నదమ్ములకు బాసటగా కరోనా కష్ట కాలంలో సైతం ఆర్థిక సాయం అందిస్తున్న జగన్ ప్రభుత్వం వాహనమిత్ర సహాయాన్ని లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి . నరసరావుపేట పట్టణం లో మంగళవారం చిత్రాలయ సినిమాహాలు సెంటర్ లో ఆటో, క్యాబ్,టాక్సీ,డ్రైవర్ లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వాహన మిత్ర పరిహారాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈసందర్భంగా డా : గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఇది మూడో విడత సహాయమని రెండు సంవత్సరాల్లోనే 3 విడత ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 3వ సంవత్సరం మొదటి నెలలోనే ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర ఆర్థిక సహాయం చెయ్యటం గొప్ప విషయం అని, పోయిన సంవత్సరం నరసరావుపేట పట్టణంలో లో 1061 మంది లబ్ధిదారులకు వాహన మిత్ర సహాయం అందించామని ఈ సంవత్సరం 1360 మందికి వాహన మిత్ర సహాయాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను కులాలకు మతాలకు అతీతంగా ఏ పార్టీ వారైనా సరే అర్హత ఉన్న ,దరకాస్తూ చేసుకున్న అందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని ఎక్కడ ఎవరికీ సంక్షేమ పథకాలు ఆపటం లేదని తెలియజేశారు ,ఈ కరోనా కష్టకాలంలో లాక్ డౌన్ పరిస్థితులలో ఆటోలకు బాడుగలు లేక చాల ఇబ్బంది పడుతున్న ఆటోడ్రైవర్లకు వాహన మిత్ర వలన వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన 132 హామీలు లో 124 ఇప్పటికే అమలు చేస్తున్నారని 94 శాతం హామీలు నెరవేర్చారని ఇటువంటి సహృదయం గల ముఖ్యమంత్రి మనకు దొరకటం మన అదృష్టమని అందుకు మనందరం కృతజ్ఞత కలిగి ఉండాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆర్టీఓ, బ్రేక్ ఇన్స్పెక్టర్లు కార్యాలయ సిబ్బంది, మునిసిపల్ కమిషనర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

# ప్రజలు చెల్లించిన 2 కోట్ల పన్నుల దుర్వినియోగం బాధ్యత ఎవరిది?



మచిలీపట్నం బ్యూరో 16(ప్రజాపాలన): మచిలీపట్నం ప్రజలు చెల్లించిన 2 కోట్లు రూపాయల పన్నుల సొమ్ము దుర్వినియోగం బాధ్యత ఎవరిది? అని జనసేన పార్టీ అధికార ప్రతినిధి లంకిశెట్టి బాలాజీ ప్రశ్నించారు. మచిలీపట్నం పురపాలక సంఘం నూతన కార్యాలయం నిర్మాణం అంటూ ఆరు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని చెప్పి, 2 కోట్ల రూపాయలతో ప్రజల వద్ద వసూలు చేసిన సొమ్మును కార్యలయం నిర్మాణం పేరుతో పునాదుల్లో నిలిపివేసి దుర్వినియోగ పరిచిన వ్యక్తుల పై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని మచిలీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి లంకిశెట్టి బాలాజీ మంగళవారం డిమాండ్ చేశారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ వద్ద గల అసంపూర్తిగా పునాదుల్లో నిలిచిపోయిన పురపాలక సంఘం నూతన కార్యాలయం బిల్డింగ్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజల సొమ్ము దుర్వినియోగం పై బాలాజీ తీవ్రంగా ఖండించారు. ఆరు శాఖల మంత్రిగా చేసిన కొల్లు రవీంద్ర ఆరు కోట్ల రూపాయలతో పురపాలక సంఘం నూతన కార్యాలయం పేరుతో 2016 ఏప్రిల్ 30వ తేదీ శంకుస్థాపన చేసి మచిలీపట్నం ప్రజలు చెల్లించిన పనులను 2 కోట్లు రూపాయల పైగా విడుదల చేసి నూతన బిల్డింగ్ పునాదుల్లో ఆపివేసి, ప్రజలకు రిక్తహస్తం చూపించారని బాలాజీ విమర్శించారు. ఆనాటి పురపాలక శాఖ మంత్రి నారాయణ రావును ముఖ్యఅతిథిగా పిలిచి లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసి పునాది వేసిన పురపాలక సంఘంగా బిల్డింగు నేడు పిచ్చి మొక్కలతో సంఘ వ్యతిరేక శక్తులకు నిలయమై దర్శనం ఇస్తుందని బాలాజీ చూపించారు. పునాదులులో వేసిన ఐరన్ పూర్తిగా తుప్పు ఎక్కి పునాదులు కదిలిపోయే స్థితికి వచ్చిందని బాలాజీ చూపించారు. ఐదు సంవత్సరాలు దాటిన బిల్డింగ్ నిర్మాణం పై ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని బాలాజీ అన్నారు. జిల్లా ముఖ్య కేంద్రంగా కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన మచిలీపట్నంలో తక్షణమే కార్పొరేషన్ బిల్డింగ్ నిర్మాణం పూర్తిచేసే విధంగా నూతన జిల్లా కలెక్టర్ శ్రీ నివాస్ చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. బిల్లింగ్ కాంటాక్ట్ లో గాని నిర్మాణంలో గాని తప్పులు, అవినీతి జరిగి ఉంటే వారిపై విచారణ జరిపించి శాఖాపరమైన చర్యలు తీసుకొని ప్రజలు కట్టిన పన్నుల సొమ్ముకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి బాలాజీ డిమాండ్ చేశారు. మున్సిపల్ గెస్ట్ హౌస్ స్థలం లో లక్షల రూపాయలు ఖరీదు చేసే బిల్లింగ్ తొలగించిన స్థలంలో ,పునాదులు తోనే 5 సంవత్సరాల గా ఉంచడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా అధికార పార్టీ గాని ప్రతిపక్షం గాని ప్రజల ఆస్థి ని గాలికి వదిలేయడం, ప్రజల కట్టిన పన్నుల సొమ్మును నిర్లక్ష్యం చేయడమేనని బాలాజీ అన్నారు. బడ్జెట్ కేటాయింపులు లేకుండా పనులు ప్రారంభిస్తే ఇదేవిధంగా ఆగిపోతాయని బాలాజీ అన్నారు. మచిలీపట్నంలో నిర్మించబోయే మెడికల్ కాలేజికి బందరు పోర్టుకి ఇదే పరిస్థితి వస్తుందేమోనని బాలాజీ సందేహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో లో ప్రజల కట్టిన పన్నుల సొమ్ముకి భద్రత కల్పించాలని లంకిశెట్టి డిమాండ్ చేశారు.

# ఘనంగా కొర్రపాటి చెన్నకేశవులు 53వ జయంతి వేడుకలు




గుంటూరు, జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ ఉద్యమస్ఫూర్తిని చాటిన కొర్రపాటి చెన్నకేశవులు 53 వ జయంతి సంధర్భంగా ఘన నివాళి ప్రత్తిపాడు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ డా దారా అంబేద్కర్ మంగళవారం మాలమహానాడు గుంటూరు జిల్లా అధ్యక్షులు నవ్యాంధ్రప్రదేశ్ మాలమహానాడు వ్యవస్థాపకులు దళితరత్న దివంగత కొర్రపాటి చెన్నకేశవులు 53 వ జయంతి సంధర్భంగా కొర్రపాటి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెదకాకాని లోని లీమా ఆశ్రమంలో మానసిక వికలాంగుల అనాధ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రత్తిపాడు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దారా అంబేద్కర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ సంధర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకోసం అంబేద్కర్ స్ఫూర్తితో కొర్రపాటి చెన్నకేశవులు చేసిన ఉద్యమాలు కొనియాడదగినవని ఆయన లేని లోటు పేద ప్రజలకు దళితులకు తీరని లోటని ఆయన కుమారుడు కొర్రపాటి సురేష్ వారి అడుగుజాడల్లో ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు .మరో అతిథిగా విచ్చేసిన పెదకాకాని మండల తెదేపా సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు మాట్లాడుతూ కొర్రపాటి చెన్నకేశవులు భౌతికంగా మరణించినా ఇప్పటికీ ఆయన పేరు చెపితే అధికారులు ప్రజాప్రతినిధులు పేదలకు అండగా నిలుస్తున్నారని ఇది స్వార్ధమెరుగని అంబేద్కర్ పోరాట స్ఫూర్తికి ప్రతిబింబమన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్,పెకాకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంతేటి యలమందరాజు,మాల ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ బండికళ్ళ జయచంద్ర, పాస్టర్ల ఫెలోషిప్ మండల అధ్యక్షుడు సంకూరు కోటేశ్వరరావు వివిధ రాజకీయ పార్టీల దళిత నాయకులు పాల్గొన్నారు.

# గంగంపల్లె ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరించండి



గిద్దలూరు,జూన్15(ప్రజాపాలన ప్రతినిధి): ప్రకాశం జిల్లా,గిద్దలూరునియోజక వర్గం లోని రాచెర్ల మండలం, కాల్వపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న గంగంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరి మూత పడి మూడు సంవత్సరాలు అయ్యింది. ఈ గ్రామములోని బాల, బాలికలు సుమారు 100 మంది బయటకు వెళ్లి చదువుకుంటున్నారు. అందువల్ల గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు పాఠశాల మరియు పరిసరాలు ను సందర్శించడం జరిగినది. ఈ స్కూల్ సుమారు 13 సెంట్లు స్థలం కలిగి, బోర్, వాటర్ ట్యాంక్ సౌకర్యం కూడా ఉంది. కావున నాడు-నేడు పథకం కింద ఈ పాఠశాలను చేర్చి నూతన భవనం నిర్మించి,కాంపౌండ్ టాయిలెట్స్ సౌకర్యం కల్పిస్తే గ్రామములోని పిల్లలు 5 వ తరగతి వరకు మా గ్రామములోనే చదువుకునే అవకాశం ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. నేటి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం పాఠశాలలు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. విద్యా శాఖ అధికారులు తక్షణమే ఈ పాఠశాలను గుర్తించి వినియోగం లోకి తీసుకు రావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చీరాల సెబ్ సిఐ గా సోమయ్య



చీరాల,జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా గిద్దలూరు సెబ్ అధికారి సిఐ సోమయ్యను చీరాలకు బదిలీ చేసారు. గిద్దలూరు సర్కిల్ పరిధిలోని కొమరోలు,గిద్దలూరు,బేస్తవారపేట, రాచర్ల మండలాలకు సిఐ గా మూడు సంవత్సరాలు పనిచేసారు. నాటుసారా తయారీదారులపై ఎన్నో దాడులు నిర్వహించిన సోమయ్యకు సమర్ధవంతమైన పేరుంది. చీరాల ప్రాంతం కూడా నాటుసారా తయారీలో అందెవేసిన చెయ్యి కావడంతో సోమయ్యను చీరాలకు తీసుకురావడంలో ఆంతర్యం అదేనంటున్నారు.

# నిరాశ్రయులు వసతి గృహానికి 6 సీలింగ్ ఫ్యాన్లు , వృద్ధులకు అన్నదానం



నరసరావుపేట, జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ వాసవి మిత్రమండలి నరసరావుపేట వారి ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారిచే నిర్వహించబడుతున్న పట్టణ నిరాశ్రయులు వసతి గృహానికి అమెరికా దేశంలో నివసిస్తున్న అనుమోలు రమేష్ బాబు కుమారుడు రోహన్ 15 వ పుట్టినరోజు సందర్భంగా వాళ్ల పెదనాన్నలు ది ఫార్మ్ ఆఫ్ ప్రమోటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు, అనుమోలు వరప్రసాద్ సహకారంతో 6 సీలింగ్ ఫ్యాన్ లను మరియు వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించబడినది . ఈ సందర్భంగా శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దాతలకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ,శ్రీ కల్పవల్లి సేవా ట్రస్ట్ చైర్మన్ వేల్లంపల్లి కేశవరావు , వాసవి స్కాలర్షిప్ సొసైటీ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మానందం , తొండపు కోటేశ్వరరావు , కొల్లిపర కృష్ణారావు , పల్లకి కృష్ణ సౌజన్య మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ఈ విధంగా నిరాశ్రయులకు కావలసిన వస్తువులను అన్నదానాన్ని ఏర్పాటుచేసిన అనుమోలు బ్రదర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది జర్నలిస్ట్ సురేంద్ర




%కందుకూరు,జూన్15(ప్రజాపాలన ప్రతినిధి):అన్నిదానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని జర్నలిస్ట్ సురేంద్ర చెప్పారు. మంగళవారం సురేంద్ర తండ్రి గారైన నల్లమోతు వెంకటనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు బాలాజీ, సురేంద్రలు సహాయార్ధంతో 140 మంది పేదలకు "అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ "ద్వారా స్థానిక అంకమ్మ దేవాలయం వద్ద అన్న వితరణ చేసారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ మనిషికి అన్నం తప్ప ఈ ప్రపంచంలో ఏ వస్తువు తృప్తి నివ్వదన్నారు. అందుకే ఈ ప్రపంచంలో ఆహారం గొప్పదన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు కరాటి వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మి పాల్గొన్నారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 16, జూన్ 2021

# వరి రైతు వెన్ను విరిచిన కేంద్రం

వరిపంట చూడడానికి అందంగా ఉంటుంది. మనందరి ప్రధాన ఆహారంగా కడుపు నింపుతుంది. కానీ వరి పంట చుట్టూ ఉన్న సమస్యలను మనం అర్థం చేసుకోవాలి. 2020%--%21లో వరి రైతులు అనుభవించిన కష్టాలను చూసిన తరువాతయినా ఈ సమీక్ష అవసరం. వ్యవసాయ ధరల నిర్ణాయక సంఘం (సిఏసిపి) తాజాగా వెలువరించిన నివేదికలో వరి పంట సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2) జాతీయ నగటు క్వింటాలుకు 1839 రూపాయలని ప్రకటించారు. వరిపంట సాగు ఖర్చు (ఏ2) రూ.1078గా, కుటుంబ సభ్యుల శ్రమ విలువ క్వింటాలుకు రూ.241గా, నిర్ణయించి, ఆ రెండూ కలిపి (ఏ 2ం ఎఫ్ఎల్) రూ.1319గా నిర్ణయించారు. దీనికి మరో రూ.641 లాభం కలిపి ఏ%--%గ్రేడ్ వరి ధాన్యానికి కనీస మద్దతు ధర రూ.1960గా నిర్ణయించారు. సాధారణ వరి ధాన్యానికి రూ.1940గా నిర్ణయించారు. వాస్తవానికి అన్ని పంటలకు ఏ2 ం ఎఫ్ఎల్ పై 50 శాతం కలుపుతున్నామని కేంద్రం చెప్పుకుంటున్నప్పటికీ, వరి ధాన్యానికి అంత కూడా కలపలేదు. మరో రూ.18 తక్కువే కలిపారు. వరి సేద్యానికి తెలంగాణలో సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2) క్వింటాలుకు రూ.2738 అవుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ సిఏసిపి కోసం నివేదిక పంపింది. ఆ నివేదిక ప్రకారం తెలంగాణలో సమగ్ర ఉత్పత్తి ఖర్చు రూ.1698.50. ఏ2: క్వింటాలుకు రూ.987, ఏ2ం ఎఫ్ఎల్: క్వింటాలుకు రూ.1178 అని ఆ నివేదిక పేర్కొంది. అంటే జాతీయ సగటు కంటే, సిఏసిపి తెలంగాణలో చాలా తక్కువ ఖర్చు చూపిస్తున్నదని అర్థం. సిఏసిపి సంస్థ తెలంగాణలో ఎకరానికి 2049.20 కిలోల నగటు ధాన్యం దిగుబడి వస్తుందని ప్రకటించింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ అంచనా ఎకరానికి 2040 కిలోలు. రాష్ట్ర వ్యవసాయ శాఖ తాజాగా అంచనా వేస్తున్న సగటు దిగుబడులకు ఇది చాలా తక్కువ. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలను కేంద్రం ప్రకటించిందా? అలా ప్రకటిస్తే క్వింటాలుకు రూ.2547 కనీస మద్దతు ధరగా ప్రకటించి ఉండాల్సింది. కానీ క్వింటాలుకు రూ.1960 మాత్రమే ప్రకటించింది. దాని వల్ల ప్రతి క్వింటాలు పై రైతుకు రూ.587 నష్టం వాటిల్లుతోంది. అంటే ఎకరానికి సగటున 20 క్వింటాళ్ళ లెక్కన చూసినా ఎకరానికి రైతుకు రూ.11,740 నష్టం వస్తుంది. ఈ లెక్క ప్రకారం, (2.5 ఎకరాలున్న) సన్నకారు రైతులు రూ.29,350 నష్ట పోతున్నారు. 5 ఎకరాలున్న చిన్నకారు రైతులు రూ.58,700 నష్టపోతున్నారు. రాష్ట్రంలో రెండు సీజన్లలో రైతులు ఒక కోటి ఎకరాలలో వరి సాగు చేస్తే, స్వామినాథన్ కమిషన్ ప్రకారం మద్దతు ధరలు అందక నష్టపోయే మొత్తం సంవత్సరానికి 11,740 కోట్ల రూపాయలు. తెలంగాణ రాష్ట్రంలో వరి క్వింటాలుకు సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2) రూ.2738గా ఉందనీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర క్వింటాలుకు 4107 రూపాయలుగా నిర్ణయించాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అయితే కేంద్రం దానిని బుట్టదాఖలా చేసి తాను అనుకున్న పద్ధతిలోనే కనీస మద్దతు ధరలను ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా లేఖ రాసి చేతులు దులుపుకుని మౌనంగా ఉంటున్నది. రాష్ట్ర సమగ్ర ఉత్పత్తి ఖర్చులను మద్దతు ధరలతో పోల్చినప్పుడు ప్రతి క్వింటాలుపై వరి రైతుకు 778 రూపాయలు నష్టం వస్తుంది. అంటే ఎకరానికి 20 క్వింటాళ్ళ లెక్కన చూసినా మొత్తం నష్టం రూ.15,560. సన్నకారు రైతులు రూ.38,900. చిన్నకారు రైతు రూ.77,800 నికరంగా నష్ట పోతున్నారు. ఈ నష్టాన్ని పూడ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏం ప్రయత్నం చేస్తున్నది.? ఎకరానికి 5000 రైతుబంధు సహాయం అందించినా రాష్ట్ర ప్రభుత్వ అంచనా నష్టంలో (15,560%--%5000)10,560 నష్టం ఇంకా మిగిలే ఉంటుంది. చివరికి సిఏసిపి అంచనా ప్రకారం నష్టం (11,740%--%5000) 6740 రూపాయలు ఇంకా మిగిలే ఉంటుంది. పైగా రైతుబంధు సహాయం తప్పకుండా సాగు చేస్తున్న రైతుకే అందుతుందన్న గ్యారంటీ లేదు. అది ఆ భూమి యజమానికి చెందుతుంది తప్ప ఆ భూమిలో సాగు చేసే కౌలురైతుకు అందదు. అప్పుడు కౌలు రైతులు కౌలు భారాన్ని పూర్తిగా మోయడమే కాక, ధరల నిర్ణయంలో మోసాల వల్ల ఇంకా ఎక్కువ నష్టపోతున్నారు. సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2)లో వరి సేద్యానికి సంబంధించి స్వంత భూమికి కౌలు విలువ ఎకరానికి రూ.11,881, స్థిర పెట్టుబడి పై వడ్డీ రూ.1641, పనిముట్లు, భవనాల విలువ తరుగు రూ.17,740, పంటల బీమా పథకం ప్రీమియం 600 రూపాయలు లాంటివి మద్దతు ధరల నిర్ణయం సమయంలో అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదు. పొలం నుంచి పంట సేకరణ కేంద్రం లేదా మార్కెట్ యార్డుకు రవాణా ఖర్చులను సైతం కలపడం లేదు. ధాన్యం ఆరబోయడానికి, క్లీనింగ్ యంత్రం క్లీన్ చేయడానికి అయ్యే ఖర్చులను కూడా కలపడం లేదు. ఇవన్నీ రైతులు ప్రతి సంవత్సరం అదనంగా ఖర్చు పెడుతూ ఉన్నవే. ధాన్యం నింపే సంచి ఖరీదు, హమాలీల ఖర్చు, ధాన్యం రోడ్లపై ఆరబోసిన సమయంలో కాపలా కూలీల ఖర్చు కూడా ఉత్పత్తి ఖర్చులలో కలపడం లేదు. పొలంలో బోర్లు వేయడానికి, డ్రిప్ లేదా స్ప్రింక్లర్ బిగించడానికి, నీటి కోసం పైప్‌లైన్లు దూరం నుంచి వేసుకురావడానికి, ట్రాక్టర్ కొనుగోలు చేయడానికి రైతులు లక్షల రూపాయలు అప్పు చేస్తుంటారు. కానీ మద్దతు ధరల సమయంలో ఇవేవీ పరిగణనలోకి తీసుకోవడంలేదు. వీటన్నిటికీ కలిపి స్థిర పెట్టుబడిపై వడ్డీ పేరున రూ.1641 వేస్తారు కానీ వాటిని మద్దతు ధర నిర్ణయ సూత్రంలో(ఏ2) కలపరు. సమగ్ర ఉత్పత్తి ఖర్చు (సి2 ప్రకారం) మద్దతు ధరలను ప్రకటిస్తే తప్ప, ఈ సమస్య పరిష్కారం కాదు. సిఏసిపి సంస్థ మద్దతు ధర ప్రకటించడానికి తీసుకునే జాతీయ సగటు ఖర్చులు కూడా చాలా తక్కువ ఉంటున్నాయి. వీటి కంటే తెలంగాణలో ఖర్చులు తప్పకుండా ఎక్కువ అవుతున్నాయి. ఉదాహరణకు సిఏసిపి సంస్థ వరి విత్తన ఖర్చు ఎకరానికి 930 రూపాయలు, రసాయన ఎరువుల ఖర్చు 3199, పశువుల ఎరువు ఖర్చు 172, పురుగు, కలుపు విషాల ఖర్చు 1544, సాగునీటి చార్జీల ఖర్చు 427, యంత్రాల కిరాయి ఖర్చు 4231, స్వంత యంత్రాల ఖర్చు 253, దుక్కిటెడ్ల కిరాయి ఖర్చు 112, స్వంత దుక్కిటెడ్ల ఖర్చు 254, కూలీల ఖర్చు 8344, చిల్లర ఖర్చులు 53 రూపాయలుగా అంచనా వేసింది. పైగా స్వంత కుటుంబ సభ్యుల శ్రమకు (ఎంత మంది పని చేసినా) ఎకరానికి, 6 నెలల పంట కాలానికి కేవలం 4179 రూపాయలుగా నిర్ణయించారు. కౌలుభూమికి కౌలు చెల్లింపు కింద ఎకరానికి ఒక సీజన్‌కు కేవలం రూ.2590 లెక్కగట్టారు. నీటి పారుదల సౌకర్యం కలిగిన భూమి ఇంత తక్కువకు కౌలుకు ఎలా దొరుకుతుందో సిఏసిపికి మాత్రమే తెలియాలి. పై వివరాలన్నీ పరిశీలిస్తే వరి ధాన్యం పండించే రైతుకు ఎక్కడ నష్టం జరుగుతోందో స్పష్టంగా అర్థమవుతుంది. రాజ్యాంగం 7వ షెడ్యూల్ ప్రకారం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, మార్కెట్లు రాష్ట్ర జాబితాలో ఉన్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తనకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నది. కనీస మద్దతు ధరల నిర్ణయంలో కేంద్రం చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలి. కేంద్రంపై పోరాడే ధైర్యం లేదనుకుంటే, తానుగా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించి రాష్ట్ర రైతులందరికీ స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలు అందించే చర్యలు చేపట్టాలి. ఏమీ చేయకుండా, కేవలం 5000 రూపాయలు భూముల యజమానులకు 'రైతుబంధు' కింద ఇచ్చేసి చేతులు దులుపుకుంటే ధాన్యం పండించే రైతులకు జరిగే నష్టానికి అంతు అనేది ఉండదు.



# మూడవ వేవ్ నియంత్రణ ఎలా?

కరోనా సెకండ్ వేవ్ తగ్గుముఖం పడుతున్న దశలో దేశంలో మూడవ వేవ్ రావచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వేవ్ లో పిల్లలపై అధిక ప్రభావం ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ వేవ్ రావడానికి తగినన్ని ఆధారాలు లేవనే మరొక వాదన వినిపిస్తోంది. ఏది ఏమైనా గత అనుభవాలని పరిగణనలోకి తీసుకొని అంచనా వేస్తే మూడవ వేవ్ రావడానికి అవకాశాలు ఉన్నాయి. 1918-20ల మధ్య ప్రపంచాన్ని వణికించిన స్పానిష్ ఫ్లూ నాలుగు తరంగాలుగా వచ్చింది. తర్వాత వైరస్ బలహీనపడింది. 1958 ప్రాంతంలో మరొకసారి ఫ్లూ విజృంభించింది. కరోనా ప్రభావం కూడా పూర్తిగా తగ్గడానికి ఒకటి లేదా రెండు ఏళ్ళు పట్టవచ్చు. ఏ వేవ్ అయినా మూడు నెలల వరకు ఉంటుంది. మధ్యలో 20 నుంచి 25 రోజుల వరకు ఉధృతంగా ఉంటుంది. ఈ ఉధృతి సమయంలోనే మనమంతా జాగ్రత్తగా ఉండాలి..ఎందుకంటే ఈ సమయంలో వైరస్ వ్యాప్తి రేటు ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో వైద్యులపై అదనపు భారం పడుతుంది. మందుల కొరత కూడా ఏర్పడుతుంది. తాజాగా లాన్ సెట్ జర్నల్ ప్రచురించిన నివేదిక పిల్లలపై కోవిడ్ ప్రభావం అధికంగా ఉంటుందని చెప్పడానికి ఆధారాలు లేవని తెల్పింది. కాకపోతే పిల్లలకి కరోనా వ్యాక్సిన్ లేకపోవడంతో వారిపై కరోనా ప్రభావం కొంత ఉండవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఏ వేవ్ వచ్చినా మనం కొంతకాలంపాటు కరోనా నిబంధనలు పాటించాలి. బయటికి వెళ్ళినప్పుడు మాస్క్ ధరించడం, జనసమూహంలోకి వెళ్ళాల్సివస్తే డబుల్ మాస్క్ ధరించడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, భౌతిక దూరం పాటించడం వంటివి చేయాలి. ఏ వ్యాక్సిన్ మంచిదనే విషయం పక్కన పెట్టి అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ వేయించుకోవాలి. కొంతకాలం పాటు పెద్ద సంఖ్యలో హాజరయ్యే వేడుకలకి, సమావేశాలకి హాజరుకాకపోవడం మంచిది. మన జీవనశైలిలో కూడ మార్పులు తెచ్చుకోవాలి. మనిషి యంత్రం కాదు. ఆహారం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా 30 శాతం మందికి వ్యాక్సినేషన్ జరిగితే కరోనా చాలా వరకు నియంత్రణలోకి వస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. గతంతో పోల్చుకుంటే ఈ సారి ప్రభుత్వాలు కూడా కాస్తంత అప్రమత్తంగానే ఉన్నాయి. నూటికి 95 శాతం మంది కరోనా సోకితే సాధారణ వైద్యంతోనే కోలుకుంటున్నారు. ఎటుతిరిగి మిగిలిన 5 శాతం మందికి ఏ విధంగా చికిత్స అందించాలనే విషయంపైనే రకరకాల ప్రయోగాలు, చర్చలు జరుగుతున్నాయి. రకరకాల వైద్యాలపై వాదోపవాదాలు జరుగుతున్నాయి. వైరస్ తన మనుగడ కోసం రూపాంతరం చెందుతూ ఉంటుంది. దీనిలో భాగంగానే తరంగాలు వస్తుంటాయి. ఈ ప్రక్రియలో సాధ్యమైనంతవరకు ప్రజల ప్రాణాలు కాపాడటానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలి. రోగులకు మెరుగైన వైద్యం అందించాలి. వైద్యులకి భరోసా కలిపించాలి. ఈ విధంగా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే కోవిడ్ మూడవ వేవ్ ని సులభంగా నియంత్రణ చేయవచ్చు.

**యమ్.రామ్ ప్రదీప్**
**9492712836**

# నిగూఢ కరెన్సీలపై నిషేధం

ఒకహాలులో వందమంది కంప్యూటర్ ప్రొఫెషనల్స్ విడివిడిగా కూర్చుని ఉన్నారు. యాభై అడ్డ వరుసలు, యాభై నిలువ వరుసల సుడోకు ప్రహేళికను పూరించడంలో వారు నిమగ్నమై ఉన్నారు. ముందుగా పూరించిన వ్యక్తి ఆనందంగా ఆ విషయాన్ని చాటి, తన పరిష్కారాన్ని అందరికీ చూపించాడు. వారు దానిని పరీక్షించి అతన్ని 'విజేత'గా ప్రకటించి బహుమానంగా ఒక బిట్ కాయిన్‌ను ఇచ్చారు. తదుపరి దశ సుడోకు ప్రహేళికకు వారంతా తమ సూచనలు చేశారు. మాస్టర్ కంప్యూటర్ ఒకటి ఆ సూచనలన్నిటినీ పరిశీలించి 70 అడ్డ వరుసలు, 70 నిలువు వరుసలతో కొత్త ప్రహేళికను రూపొందించింది. అదే వంద మంది ఈ కొత్త ప్రహేళికను పూరించడానికి పూనుకున్నారు. ముందుగా విజయవంతంగా పూరించిన వ్యక్తికి ఒక బిట్ కాయిన్ బహుమతిగా ఇచ్చారు. ఈ వందమంది తమ మధ్య వ్యాపారానికి బిట్ కాయిన్‌ను ఉపయోగించుకుంటారు. ఒక వ్యక్తి పది ఆపిల్స్‌ను ఒక బిట్ కాయిన్‌కు విక్రయిస్తాడు. మరొక వ్యక్తి ఒక బిట్ కాయిన్‌కు వాటిని కొనుగోలు చేస్తాడు. బిట్ కాయిన్‌ను తమ సొంత కరెన్సీగా గుర్తించడం వల్లే ఈ వ్యాపారం సాధ్యమయింది. చిన్న పిల్లలు గోలీకాయలతో క్రయవిక్రయాలు జరపడం లాంటిదే ఇది కూడా. రెండు గోళీలకు ఒక బాలుడు ఒక పోస్టేజ్ స్టాంప్‌ను అమ్మితే మరొక బాలుడు రెండు గోలీలు ఇచ్చి వాటిని తీసుకుంటాడు. బిట్ కాయిన్ అనేది క్రిప్టో కరెన్సీ (నిగూఢ కరెన్సీ). ఇది, మాస్టర్ కంప్యూటర్ ఉత్పాదితమైన ఒక సంఖ్య మాత్రమే. ఎవరికైతే ఈ సంఖ్య ఉంటుందో అతను బిట్ కాయిన్ యజమాని. ఆ సంఖ్య ఒక సంకేత నిక్షిప్త సందేశం. కనుకనే దానికి క్రిప్టో కరెన్సీ అనే పేరు వచ్చింది. మరో హాలులో 200 మంది కంప్యూటర్ ప్రొఫెషనల్స్ తమ సొంత సుడోకు ప్రహేళికను పూరిస్తున్నారనుకోండి. ఆ ప్రహేళికను విజయవంతంగా పూరించిన వ్యక్తికి వారు తమ సొంత




క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్‌ను బహుమానంగా ఇస్తారు. రెండో హాలులోని 200 మంది మాత్రమే తమ సుడోకు ప్రహేళికకు పరిష్కారాన్ని తెలుసుకుంటారు. ఒక కరెన్సీని ఆ ప్రహేళికాకారులలో అత్యధికులు అంగీకరించినప్పుడు దాని వైయక్తిక సొంతదారు ఆ బిట్ కాయిన్లను విక్రయించి ఒక కారును కొనుగోలు చేసుకోవచ్చు. అటువంటి పరిస్థితుల్లో బ్యాంకులు కూడా ఆ క్రిప్టో కరెన్సీలను అంగీకరిస్తాయి. సుడోకు ప్రహేళిక క్లిష్టత పరిష్కరింపబడిన ప్రతి ప్రహేళికతో మరింతగా పెరుగుతుంది. 2000 అడ్డ వరుసలు, 2000 నిలువు వరుసల సుడోకు ప్రహేళికను స్వహస్తాలతో పూరించడం సాధ్యం కాదు. కనుక ఈ ప్రహేళికలను పూరించేందుకు బిట్ కాయిన్ ఉత్సాహికులు 'ఫ్యాక్టరీ'లను నెలకొల్పారు. మాస్టర్ కంప్యూటర్ రూపొందించిన అత్యంత సంక్లిష్ట సుడోకు ప్రహేళికలను పరిష్కరించేందుకు ఈ ఫ్యాక్టరీలలో సూపర్ కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. ప్రహేళికలను పూరించే క్రమంలో అవి భారీ పరిమాణంలో విద్యుత్‌ను వినియోగించుకుంటాయి. ఈ 'వ్యాపారస్థులు' కంప్యూటర్‌ల ఏర్పాటుకు, విద్యుత్ కొనుగోలుకు మదుపులు చేసి, తాము గెలుచుకున్న బిట్ కాయిన్‌లను లాభాలుగా పొందుతారు. కరెన్సీ నోట్లను ముద్రించేందుకు మన రిజర్వ్‌బ్యాంక్ కాగితం, సిరాను ఉపయోగించిన విధంగానే బిట్ కాయిన్ల తయారీకి విద్యుత్‌ను వినియోగిస్తారు. ఈ దృష్ట్యా కరెన్సీలతో మొదటి సమస్యేమిటంటే విద్యుత్‌ను భారీ పరిమాణంలో ఉపయోగించుకోవలసి రావడం. అది పర్యావరణంపై ఎనలేని భారాన్ని మోపడమే అవుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే నేరస్థులు ఇప్పుడు తమకు క్రిప్టో కరెన్సీల రూపేణానే చెల్లింపులు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల అమెరికాకు చెందిన 'కలోనియల్ ఆయిల్ కంపెనీ' కంప్యూటర్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఒక అక్రమ సాఫ్ట్‌వేర్‌ను ఆ కంప్యూటర్లలో ప్రవేశపెట్టారు. దానిని వారు మాత్రమే తొలగించగలరు. దానిని తొలగించేందుకు 30 లక్షల డాలర్లను చెల్లించాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేశారు. ఆ కంపెనీ వారికి ఆ మొత్తాన్ని సమర్పించుకోవడం అనివార్యమయింది. అమెరికా ప్రభుత్వం ఆ మొత్తంలో సగభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి. ఏ విధంగా స్వాధీనం చేసుకున్నదీ తెలియదు. అదలా ఉంచితే సైబర్ నేరగాళ్లకు క్రిప్టో కరెన్సీ రూపేణా చేసిన చెల్లింపులు బ్యాంకు లావాదేవీలలో ఏ విధంగాను నమోదు కాలేదు. క్రిప్టో కరెన్సీల రూపేణా తాము డిమాండ్ చేసిన సొమ్మును అందుకోవడం నేరగాళ్లకు సదుపాయంగా ఉండడం వల్లే నేరాలు పెచ్చరిల్లి పోతున్నాయని భావిస్తున్నారు. ఇది ప్ర?పంచవ్యాప్త పరిణామంగా ఉంది. కంప్యూటర్లను, విద్యుత్‌ను భారీగా వినియోగించుకునే ఈ క్రిప్టో కరెన్సీలు పర్యావరణానికి హానికరమే కాకుండా సాంఘిక సంక్షేమానికి దారితీసే ప్రత్యక్ష వస్తువుల ఉత్పత్తికి వీసమెత్తు కూడా దోహదం చేయవు. నేరాల పెరుగుదలకు ఆలంబన కావడం ద్వారా అవి సమాజానికి కీడు చేస్తున్నాయి. ఇంతకూ క్రిప్టో కరెన్సీల విలువ అనిశ్చితమైనది. అంతేకాక అవి ఏ క్షణాన అయినా అదృశ్యమై పోవడానికి ఆస్కారముంది. కనుక క్రిప్టో కరెన్సీలను నిషేధించడం ప్రపంచ దేశాలకు శ్రేయస్కరం. ఈ క్రిప్టో కరెన్సీలను బ్యాంకులు గుర్తించకపోతే, ఏ ఆర్థిక లావాదేవీలోనూ అవి చెల్లుబడి కావు. వాటి ఉపయోగమూ సహసిద్ధంగా నిలిచిపోయేందుకు ఆస్కారముంది. సమాజానికి పెద్ద హాని తొలగిపోతుంది.

# రాష్ట్రంలో 2.48 లక్షల లబ్ధిదారులకు

# రూ. 248.47 కోట్ల జమ : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

- వరుసగా మూడవ ఏడాది డ్రైవర్లకు ఆర్థికసాయాన్ని అందజేసిన సీఎం జగన్మోహనరెడ్డి
- కృష్ణాజిల్లాలో రూ. 26. 35 కోట్ల ఆర్థికసాయాన్ని అందించాం



-విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి జూన్ 15: కరోనా కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న ఆటో, మ్యాక్సీ క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లకు వరుసగా మూడవ ఏడాది నెల రోజులు ముందుగానే వైఎస్సార్ వాహనమిత్ర పథకం ద్వారా సీఎం జగన్మోహనరెడ్డి ఆర్థికసాయాన్ని అందజేశారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం క్యాంప్ కార్యాలయం నుండి సీఎం జగన్మోహనరెడ్డి వైఎస్సార్ వాహనమిత్ర లబ్ధిదారుల ఖాతాల్లో మూడవ విడత నగదును కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రజాసంకల్ప యాత్ర సందర్భంగా ఆటోడ్రైవర్ల బాధలు, కష్టాలను దగ్గర నుండి చూశారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కొంత మేర సాయం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. 2019 లో వైఎస్సార్ వాహన మిత్ర పథకాన్ని ప్రారంభించి దేశంలో ఎక్కడా లేని విధంగా సొంతంగా ఆటోలు, ట్యాక్సీలు, మ్యాక్సీ క్యాబ్ లు కల్గివున్న డ్రైవర్లకు ఏటా రూ.10 వేలు చొప్పున ఆర్థికసాయాన్ని అందిస్తున్నారని చెప్పారు. వాహన నిర్వహణ, ఇన్సూరెన్స్ ప్రీమియం, ఫిట్నెస్ ఫీజులను చెల్లించేందుకు ఈ ఆర్థికసాయం ఉపయోగపడుతుందని తెలిపారు.ఇదిలా ఉండగా రాష్ట్రంలో వైఎస్సార్ వాహనమిత్ర పథకం కింద 2 లక్షల 48 వేల 468 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని చెప్పారు. మొత్తం లబ్ధిదారుల్లో 83 శాతం బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలకు చెందినవారేనని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కును అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ జే నివాస్ మాట్లాడుతూ జిల్లాలో డ్రైవర్లు తమ వాహనాలను కండిషన్ లో పెట్టుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని విజ్ఞప్తి చేశారు. విజయవాడకు చెందిన వీ ప్రశాంతి మాట్లాడుతూ ఆటోను సొంతంగా కొనుగోలు చేసి నడుపుతున్నానని, ఇప్పటి వరకు మూడు విడతలుగా రూ.30 వేల లబ్ధి చేకూరిందని చెప్పారు. విజయవాడ సింగ్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్లు దాసరి నాగేశ్వరరావు, ఎం శ్రీనివాస్, బీ దుర్గాప్రసాద్, అప్పారావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏటా వైఎస్సార్ వాహన మిత్ర కింద ఇచ్చే రూ. 10 వేలు ఆటోడ్రైవర్లకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. కరోనా కష్ట కాలంలో ఈ నగదు తమను ఆదుకుంటోందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎండీ కరీమున్నీసా, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ మల్లాది విష్ణు, ఎమ్మెల్యేలు జోగి రమేష్, వసంత కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, ఉప రవాణా కమిషనర్ ఎం పురేంద్ర, ఆర్టీవోలు కే రాంప్రసాద్, ఏ విజయసారథి, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు వీవీ మురళీకృష్ణ, కేఆర్ రవికుమార్, నాగమురళి, అజ్మీరాబసు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి..ఎనిమిది మంది అరెస్ట్

### కారంపూడి ఎస్ఐ గల్లా. రవికృష్ణ



కారంపూడి,జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: పేకాట స్థావరం పై దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు కారంపూడి ఎస్ఐ గల్లా. రవికృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో అయన మీడియాతో మాట్లాడుతూ చింతపల్లి పొలాలలో గత రాత్రి సుమారు 2గంటల సమయంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఆ ప్రాంతానికి వెళ్లి పేకాట స్థావరం పై దాడి చేసి 8మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 44,000 రూపాయలు స్వాధీనం చేసుకొని నిందితుల పై కేసు నమోదు చేయటం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామజూన్15ప్రజాపాలన: పట్టణంలోని3,4 మ రియు 5 వార్డుల పరిధిలో భారత టాకీస్ నుండి పాత బస్టాండ్ వెళ్ళే మేజర్ సీసీ డ్రైన్ నిర్మాణ పనులను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం పరిశీలించారు.ముందుగా పాత బస్టాండ్ సమీపంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆల యం వెనుక గల నగర పంచాయతీ స్థలాన్ని ఆక్రమిం చుకొని ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న వారితో ఆ యన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా చిన్న చిన్న వర్షాలకు పట్టణంలో డ్రైనేజీ లలోని మురుగు నీరు పొంగి రోడ్లపై పారి ఇళ్లల్లోకి వస్తున్నాయని ,దీని కార ణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నా ర ని ,పట్టణంలో రానున్న 40 ఏళ్ళ భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో సరి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నా మన్నారు నందిగామ పట్టణంలో రూ.10 కోట్లు ఖర్చు పెట్టి డ్రైన్ ల నిర్మాణాలు చేపట్టామని ,పట్టణ మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా డ్రైన్ ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని ,పట్టణంలో చేపట్టబోయే రోడ్ల విస్తరణకు అనుగుణంగా డ్రైన్ ల నిర్మాణాలకు ప్రణా ళికలు రూపొందించామని తెలిపారు ,గత పాలకులు తమ ఇష్టానుసారంగా అక్కడక్కడ చిన్నపాటి డ్రైన్లు నిర్మించి వదిలేశారని దీని కారణంగా పట్టణ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగామారిందన్నారు అనంతరం పా త బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ స్థలంలో నివాస ముంటున్న వారితో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో నివాసముంటున్న వారి గృహాల మీదుగా మేజర్ డ్రై నేజ్ నిర్మాణం జరుగుతున్న కారణంగా గృహాలు దె బ్బతినే అవకాశం ఉన్నందున వారిని ఖాళీ చేయా లని కోరారు ,వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలు ఇప్పించి ,ఇళ్ల నిర్మాణాలు చేయి స్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ,వార్డు సభ్యులు, టౌన్ ప్లానింగ్ అధికారులు ,ఇతర అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి కుళాయిని ప్రారంభించిన చిలుకూరి చంద్రశేఖర్ రెడ్డి

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవకుడిగా పేదప్రజలకు అండగా...



కారంపూడి, జూన్15, ప్రజాపాలన ప్రతినిధి :కష్టాల్లో ఉన్న పేదవర్గాలను ఆదుకోవటం అంటే ఆయనకు ఎంతగానో ఇష్టం సామాన్య పేద రైతు కుటుంబంలో పుట్టి పేదరికన్ని పతాక స్థాయిలో అనుభవించి ఇప్పుడు పేదప్రజల సేవే మార్గంగా పనిచేస్తూ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేనున్నాను అంటూ భరోసా ఇస్తూ భగవంతునికి భక్తునికి అనుసంధానంలా మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లకు అత్యంత ఆప్తుడే కారంపూడి మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి.పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన చిలుకూరి. నాగిరెడ్డి,అంకాలమ్మ దంపతులకు జన్మించారు. చిలుకూరి తండ్రి నాగిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అంటే ఎనలేని అభిమానం ముఖ్యంగా వైఎస్. రాజశేఖరరెడ్డి కుటుంబం అంటే ఏంటో ఇష్టం. గుత్తికొండ నుంచి వ్యాపార నిమిత్తం కారంపూడిలో స్థిరపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి. కుటుంబానికి చిలుకూరి కుటుంబంతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి.చిన్ననాటి నుండే పేదలకు సేవచేయటం ఆయనకు అలవాటుగా మారిందని ఇప్పటికి అయన స్నేహితులు అంటుంటారు. మొదటి నుంచి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి కి తోడుగా ఉంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవకుడిలా పనిచేస్తూ ప్రతి ఎన్నికలలో ఎమ్మెల్యే పిఆర్కే విజయానికి ఎంతగానో కృషిచేసారని చెప్పవచ్చు. మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సోదరులకు భక్తునిలగా ఉంటూ వారి ఆదేశాలను తుచాతప్పక పాటిస్తూ కారంపూడి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి కృషి చేసిన నాయకులలో చిలుకూరి ఒకరు అని చెప్పవచ్చు.పార్టీ కార్యక్రమలే కాకుండా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి పిన్నెల్లి సోదరుల ఆశీస్సులతో తన సొంతనిధులతో సమస్యను పరిష్కరించే గొప్ప వ్యక్తి చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి అనేది అక్షర సత్యంగా చెప్పవచ్చు. 1వ ఎంపీటీసీ పరిధిలోని క్వారీ గుంతలలో నివసిస్తున్న బడుగు వర్గాలకు తాగు నీరు సమస్య జాతిలమైనది గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్న ప్రాంతం అది ఎంతమంది నాయకులకు చెప్పిన వారి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ఈ విషయాన్నీ తెలుసుకున్న చిలుకూరి ఆ ప్రాంతానికి వెళ్లి ఆదుకోవటానికి నేనున్నాను అంటూ భరోసా కల్పించి లక్ష్మి ఇంటి వద్ద నుండి నాగేటి. పెద్ద వెంకటేశ్వర్లు ఇంటి వరకు పైప్ లైన్ ను తన సొంతనిధులతో ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో నీటి సమస్యను నివరించారు. కారంపూడి నందు 1వ ఎంపిటీసీ పరిధిలో బిక్కెం. సాంబయ్య బజారులో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి కుళాయిని వైఎస్ఆర్సీపీ కారంపూడి మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ ప్రాంతంలో నీటి సమస్య జతిలంగా ఉంది. మంచినీటి కోసం ఈ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి అయన సోదరుడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి ఆశీస్సులతో చిలుకూరి సొంతనిధులతో మంచి నీటి కుళాయిని ప్రారంభించి ఆ ప్రాంతవాసులకు నీటి సమస్యను నివరించారు. తమ సమస్య పరిష్కారనికి కృషి చేసిన చిలుకూరి చంద్ర శేఖర్ రెడ్డి ని ఆ ప్రాంతవాసులు పూలమాల, శాలువాతో ఘనంగా సత్కారించారు గడచినా మండల పరిషత్ ఎన్నికల్లో ఒకటవ ఎంపిటీసీ గా బడుగు వర్గాలకు చెందిన గుండెబోయిన.అమృత లక్ష్మి ని ఏకగ్రీవంగా ప్రకటించి ఒకటవ ఎంపిటీసీ పరిధిలో ఏ సమస్య ఉన్న నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తున్నారు. ఇందిరానగర్ కాలనీలో రోడ్లు అద్వాన్నా స్థితిలో ఉండటంతో మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి అయన సోదరుడు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి తో చర్చించి సీసీ రోడ్ల నిర్మాణానికి 70లక్షల నిధులు మంజూరు చేయించి పనులు కూడా ప్రారంభించారు చంద్రశేఖర్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతమంతా వైసీపీ పార్టీకి అనుకూలం కావటంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది ఈ ప్రాంతం. 2014లో చంద్రశేఖర్ రెడ్డి సొంతనిధులు వెచ్చించి గ్రావెల్ రోడ్లను ఏర్పాటు చేసారు సేవ కార్యక్రమలలో కూడా ముందుంటారు అని చెప్పటానికి ఉదాహరణ అయన. జగనన్న మధ్యాహ్న భోజన పథకం చెపట్టే జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సుమారు 600 మందికి ఎమ్మెల్యే చేతులమీదగా ప్లేట్లు పంపిణి చేయించారు. ఇలా అనేక మందికి సేవ చేస్తూ సేవకార్యక్రమలు చేపట్టటంలో తన దాన గుణాన్ని చాటుకున్నారు. చిలుకూరి కి సేవకార్యక్రమాలే కాకుండా దైవ భక్తి కూడా ఎక్కువ అని చెప్పవచ్చు పుట్టిన ఊరికి ఏదో ఒకటి చేసి రుణం తీర్చుకోవాలన్నా సంకల్పంతో గుత్తికొండ లోని చీకటి మల్లన్న ఆలయ ప్రాంతంలో తన తండ్రి చిలుకూరి.నాగిరెడ్డి పేరు మీద ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి నిత్య అన్నదాన కార్యక్రమన్ని కూడా చేపడుతున్నారు.చిలుకూరి చేపట్టే ప్రతి కార్యక్రమనికి అయన సోదరుడు చిలుకూరి. రవీంద్రరెడ్డి వెన్నంటే ఉండి ప్రోత్సాహిస్తూ సేవే పరమార్ధంగా పనిచేస్తున్నారని చెప్పవచ్చు ఇది ఏమైనా పిన్నెల్లి సోదరుల ఆశీస్సులతో ఒక వైపు సేవకార్యక్రమలు మరో వైపు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న చిలుకూరి ని వైసీపీ నాయకులు,కారంపూడి మండల ప్రజలు అభినందిస్తున్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుండెబోయిన.శివ, చిలుకూరి. రవీంద్రరెడ్డి, గుండెబోయిన దినకర్, బందర్. బుడేసా పాల్గొన్నారు.

## డిశ్చార్జ్ అయిన పేషంట్స్ కు స్వీట్ ప్యాకెట్స్ అందజేసిన సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



జగ్గయ్యపేటజూన్15 ప్రజాపాలన: జగ్గయ్యపేట శాసన సభ్యులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ శ్రీ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో లో పెనుగంచిప్రోలు గ్రామపం చాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి నేతృ త్వం లో పెనుగంచిప్రోలు జిల్లా పరిషత్ బాలుర పా ఠశాల లో 30 పడకల కోవిడ్ కేర్ సెంటర్ లో ఇద్దరు పేషెం ట్స్ డిశ్చార్జ్ అయ్యారు ఈ సందర్భంగా గ్రామ సర్పం చ్ వేల్పుల పద్మ కుమారి, కోవిడ్ కేర్ సమన్వ యకర్త వేల్పుల రవికుమార్ సచివాలయం2 కార్యదర్శి ఆశా లత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూ పర్వైజర్ శ్రీ సత్య నారాయణ తదితరులు డిశ్చార్జ్ అ యిన పేషంట్స్ కు స్వీట్ ప్యాకెట్స్ అందజేసి శు భా కాంక్షలు తెలిపారు ఈ కేంద్రంలో 13 మంది కరోనా బాధితులు చికిత్స పొందుతున్నారు పెనుగంచిప్రోలు గ్రామంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏ ర్పాటుచేసిన ఈ సెంటర్ పలువురి మన్ననలను పొం దుతున్నది. పె నుగంచిప్రోలు ప్రాంతంలో కరోనా కేసులు బాగా తగ్గు ముఖం పట్టాయి మండలం లో కరోనా కేసులు తగ్గు ముఖం పట్టేంత వరకూ కేంద్రాన్ని కొనసా గిస్తామని పద్మ కుమారి తెలిపారు.

# ప్రభాకరరావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారు:తంగిరాల సౌమ్య




కంచికచర్ల జూన్ 15(ప్రజాపాలన) నందిగామ నియో జకవర్గా అభివృద్ధికి నిరంతరం పాటుబడిన మహామ నిషి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తంగిరాల ప్రభాకర రా వని రాష్ట్ర మాజీ జలవనరుల శాఖ శాఖ మాత్యులు దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. నంది గామ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయతంగిరాల ప్రభాకర రా వు ఏడో వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య తో పాటు కార్యకర్తలు నా యకులు తోకలిసి దేవినేని ఉమా పరిటాల గ్రామంలో గల స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు విగ్రహానికి పూ లమాలలు వేసి మంగళవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిదేవినేని ఉమామహే శ్వ ర మాట్లాడుతూ నియోజక అభివృద్ధికి నిరంతరం ఎ నలేని కృషి చేశారని అలాంటి నాయకుని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ప్రభాకర్ రా వు పేద కుటుంబాంనుంచి వచ్చి లా ను విద్యను అభ్యసించడమే కాక ఆయనకు విద్య పై ఉన్న మక్కువ తో తనలాంటి పేద విద్యార్థినీ విద్యార్థులకు ఎందరికో ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు లా పుస్తకాలు ఉచితంగాఅందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రభాకర్ రావు ఎమ్మెల్యేగా ఎంపీపీగా జడ్పిటిసి గా ప నిచేసిన ప్రజలు అందరితో కలువుగోలుగా తనంతో ఉండేవారని అలాంటి మంచి నాయకుడిని కోల్పోవ డం నందిగామ నియోజకవర్గ ప్రజల దురదృష్టమని ఆయన తెలిపారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వద్ద తెలుగుదేశం .రాష్ట్ర పార్టీ లో చురుకైన నాయకుడిగా పేరు గడించారు అన్నా రు.

నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కాక ప్రజలకు నిరంతరం సేవలందించి స్వర్గీయ ప్రభాకర్ రావుప్ర జల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోతారని మాజీ మంత్రి ఉమా కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ తన తండ్రి అ యిన టువంటి స్వర్గీయ తంగిరాల ప్రభాకరరావు మన మ ధ్య లేకపోయినా ఆయన బాటలోనే నేను పైనీస్తానని సౌమ్య తెలియచేశారు. అనంతరం కంచికచర్ల పార్టీ కార్యాలయంలో స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు చిత్రపటానికి మాజీ మంత్రి దేవినేని ఉమామహే శ్వర రావు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాజీ జెడ్పీటీసీ సభ్యులు కోగంటి బాబు పూలమాలలు వే సి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పేదలకు అ న్నదానం తోపాటు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షు లు కోగంటి బాబు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంక ట్రావు సీనియర్ పార్టీ నాయకులు అన్నదాత రామ కృష్ణ గుత్తా రత్నం పంచాయతీ వార్డు సభ్యులు గుత్తా ఓంకార్ గూడవల్లి గణేష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు రొంపిచర్ల శ్యాము మాగంటి చిన్న పుల్ల రావు మాజీ సర్పంచులు మాగంటి బాబు తంగిరాల పద్మావతి డాక్టర్ వీరస్వామి గణ వ నేని సాంబశివరావు నం బూరు నాగేశ్వరరావు గొర్రెపాటి ప్రభాకర్ వెలగ తిరు పతిరావు తేలప్రోలు రమణయ్య పఠాన్ బాజీ ఖాన్ చాప మోహన్ రావు వనపర్తి వెంకటేశ్వరరావు గుత్త రమేష్ నల్ల నాగులు అరుణ శేషం కనకరత్నం భానోత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు జర్నలిస్ట్ డ్రై ఫ్రూట్స్ పంపిణీ



గన్నవరం,జూన్15(ప్రజాపాలన ప్రతినిధి): అమ్మ ఆధరణ హెల్పింగ్ హ్యాండ్స్ వారు కరోనా ఫ్రంట్ వారియర్స్ గా పోలీసు శాఖ ను జర్నలిస్ట్ లకు వారి సేవలను గుర్తించి వీరు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లా సేవలు అందించడం చాలా హర్షనీయమని కొనియాడుతూ పోలీసు శాఖ కు జర్నలిస్ట్ బృందానికి డ్రై ఫ్రూట్స్ తో పాటు పళ్లు ఇచ్చి వీరి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గన్నవరం సి ఐ కొమాకుల శివాజీ ,ఇతర పోలీసు బృందం తో పాటు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు ,అమ్మా ఆధరణ హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ నువ్వుల పద్మలత ,శివతేజ మారెడ్డి ,సామినేని విజయప్రసాద్ ,కర్రా అరుందతి,కంచర్ల సురేష్ , పాల్గొన్నారు

# ఖరీఫ్ సాగు పెట్టుబడుల కోసం అన్నదాత ఎదురుచూపు

**టీడీపీ గన్నవరం ఇన్ చార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు**

గన్నవరం, జూన్ 15 (ప్రజాపాలన ప్రతినిధి) : రైతులు విక్రయించిన ధాన్యానికి బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం దోబూచులాడుతోందని తెలుగుదేశం పార్టీ గన్నవరం నియోజకవర్గం ఇన్చార్జి, శాసనమండలి సభ్యుడు బచ్చుల అర్జునుడు విమర్శించారు. అసైన్డ్ భూములు, ఇతర భూముల్లో సాగు చేసిన పంటల వివరాలు ఈ క్రాప్ లో నమోదు కావంటే అరగంట వ్యవధిలోనే సమస్య పరిష్కరించి వెంటనే నమోదు చేస్తామని అధికారులు చెప్పినా ఆచరణ కావడంలేదని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంటల వివరాల నమోదుకు రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళితే సర్వర్ పనిచేయట్లేదని చెబుతున్నారన్నారు. ఎప్పటికి పనిచేస్తుందో తెలియదని, ఈలోగా తామేమీ చేయలేమని ఆర్బీకేలలో పని చేసే సిబ్బంది చేతులెత్తేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తే బిల్లులను త్వరగా చెల్లించాల్సి వస్తుందనే కారణంతో ఈ క్రాప్ సర్వర్లను నిలిపివేయడం శోచనీయమన్నారు. జిల్లాలో ఆరు లక్షల టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేయగా, ఇప్పటికి 2.98 లక్షల టన్నులే కొనుగోలు చేశారని తెలిపారు. ఇందుకుగానూ రైతులకు రూ.181.81 కోట్లే చెల్లించగా, ఇంకా రూ.307.13 కోట్లపైనే బకాయి ఉందన్నారు. ఈ క్రాప్లో వివరాలు, మిగిలిన ధాన్యం వివరాలు ఎప్పటికి నమోదవుతాయని ప్రశ్నించారు. రబీ ధాన్యం డబ్బులు వస్తే తప్ప రైతులు ఖరీఫ్ వ్యవసాయ పనులను ప్రారంభించే పరిస్థితి లేదన్నారు. రబీ ధాన్యం విక్రయించి రెండు నెలలు అవుతున్నా ఇంకా రైతుల బ్యాంక్ ఖాతాలలో సొమ్ములు పడకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఇదిలావుండగా, రబీ సాగు కోసం తీసుకున్న రుణం ఏడాది గడువులోగా చెల్లించకుంటే రూ. లక్షకు రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు వడ్డీ చెల్లించాల్సి వస్తోందని తెలిపారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని ధాన్యం వివరాలను త్వరగా ఆన్లైన్ చేయాలని, ఇప్పటికీ ఆన్లైన్ చేసిన వాటి నగదును వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని అర్జునుడు డిమాండు చేశారు.



## కోవిడ్ ప్రొటోకాల్ అమలు తీరును పరిశీలించిన ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టరు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఫోరేన్సిక్ విభాగం , మార్చురీలను విజయవాడ ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టరు కంభంపాటి రాజ్యలక్ష్మి మంగళవారం పరిశీలించారు . ఈసందర్భంగా జిజి హెచ్ లోని ఫోరేన్సిక్ విభాగం , మార్చురీ , అంబులెన్స్ నిర్వహణ తీరు పై సంబంధిత వైద్యాధికారులు , ఇతర సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు . ప్రస్తుతం మార్చురీ విభాగంలో 12 ఫ్రీజర్లు ఉండగా మరో 6 అవసరం అని గుర్తించడం జరిగిందన్నారు . ఇందుకు జిల్లా కలెక్టరు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు . కోవిడ్ మృత దేహాలను అంబులెన్స్ లో కృష్ణలంక , సింగ్ నగర్ శ్మశానవాటికలకు తరలించడం జరుగుతున్నదన్నారు . ఈసందర్భంగా కోవిడ్ ప్రొటోకాల్ అమలు తీరును ఆమె పరిశీలించారు . సంబంధిత రిజిష్టర్ల నిర్వహణాతీరును కూడా కె . రాజ్యలక్ష్మి తనిఖీ చేశారు . శ్మశాన వాటికకు మృత దేహాలను తరలించే సమయంలో ఒక అంబులెన్స్ లో రెండుకన్నా ఎక్కువ తరలించేందుకు వీలు లేదన్నారు . ఈవిషయంపై ప్రత్యేక పర్యవేక్షణకు ఇద్దరు విఆర్ఓలను , ఇతర సిబ్బందిని నియమించామన్నారు . వీరి వెంట ఫోరేన్సిక్ విభాగం హెచ్ ఓ డి జి . శ్రీనివాస్ , డా . దేవ్ , తహాశీల్దారు వి . శ్రీనివాసరావు , తదితరులు ఉన్నారు .

## నగరాభివృద్ధికి సహకరించండి:జిల్లా నూతన కలెక్టర్ జె. నివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మంగళవారం కలక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో మర్యాద నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తో కలసి మొక్కను అందజేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటానికి అవసరమైన సూచనలు, సహకారం అందజేయాలని కోరారు. గతంలో నగర పాలస సంస్థ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉన్నందున నగరాభివృధికి మరియు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటకు అవసరమైన తోడ్పాటు అందించాలని ఆమె కోరారు. కలెక్టర్ ని కలసిన వారిలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చెల్లారావు ఉన్నారు.

## బోనాల గ్రామ సమాఖ్య సమావేశం



పులివెందుల,ప్రజాపాలన ప్రతినిధి: లింగాల మండలం బోనాల గ్రామ సమాఖ్య సమావేశానికి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వైఎస్సార్ క్రాంతి పథం అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల జీవనోపాధికి అవసరాలకు సంఘం పొదుపు లను గ్రామ సమాఖ్య సామాజిక పెట్టుబడి నిధి ని శ్రీ నిధి రుణాలను ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు రుణాలను కేవలం చివరి ప్రయత్నంగా మాత్రమే పొందాలని, మొదటి ప్రాధాన్యత క్రమంలో సంఘ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల పట్ల జరుగుతున్న వివక్షతను రూపుమాపడానికి మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింస ఆపడానికి మరియు దిశ చట్టాన్ని అమలు చేయుటకు గ్రామ సమాఖ్య జెండర్ కమిటీ పని చేయాలని కోరారు. ప్రతి మహిళ సంపూర్ణ ఆహారం పొందాలంటే కిచెన్ గార్డెన్ ద్వారా ఆకుకూరలు కూరగాయలు పండించుకోవాలి వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరిస్తూ తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయాన్ని సంపాదించేందుకు మార్గాలు అన్వేషించాలని సూచించారు పాడి పరిశ్రమ పైన ఆసక్తి కలిగిన మహిళలకు రుణాలు కల్పించేందుకు కృషి చేయాలని కార్యవర్గ సభ్యులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్ గంగ దేవి గ్రామ సమాఖ్య అధ్యక్షుడు సుజాత కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారును రెండు గంటల పాటు అడ్డుకున్న దేవరాజుగట్టు దళితులు



పెద్దారవీడు,జూన్15(ప్రజాపాలన ప్రతినిధి):తమ దళిత కాలనీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఉమారాణిని రెండు గంటల పాటు అడ్డుకున్నారు. ఆమె కారుకు అడ్డంగా కూర్చొని కారు కదలనివ్వకుండా ఘెరావ్ చేసారు. ఎస్సీ కాలనీలోని 16ఇళ్ళు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కోల్పోతున్నామని, తక్షణం తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేసారు. ఎక్కడో కాకుండా తమకు దగ్గరలో ఉన్న కొండపోరంబోకు స్థలంలో ఇవ్వాలని డిమాండ్ చేసారు. గ్రామంలో భూకబ్జాల ను అరికట్టాలని, అక్రమానిర్మాణాలను తొలగించాలని కోరారు. పాత హద్దుల ప్రకారం రహదారులను పునరుద్దరించాలని డిమాండ్ చేసారు. పెద్దారవీడు ఎస్ఐ రామకృష్ణ అక్కడకు చేరుకొని ఆందోళన కారులకు ఎంత నచ్చచెపిన ప్రయోజనం లేదు. తమసమస్యలు పరిష్కరించేవరకు కదిలేదిలేదని మహిళలు బీష్మించి కూర్చున్నారు. 16దళిత కుటుంబాలకు నెలరోజుల్లో ఇళ్ల పట్టాలు ఇస్తామని తహసీల్దార్ ఉమాదేవి, ఆర్ఐ రాజేష్ హామీ ఇచ్చారు. ఆ గడువునాటికి పట్టాలు ఇవ్వకుంటే తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని దళితులు హెచ్చరించారు. అనంతరం గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, కాలనీలో అంతర్గత రహదారులకు హద్దులు వేశారు. ఈ ఆందోళనలో సిపియం నాయకులు దగ్గుపాటి సోమయ్య, ఏనుగుల సురేష్, గ్రామస్తులు కటికల యాకోబు, ఆదాము, పాల్గొన్నారు.

## ఆలయ భూములకు కౌలు వేలం

**- ఆలయ ఈఓ జి. నరసింహామూర్తి**



ప్రజాపాలన - చందోలు (పిట్టలవానిపాలెం) : పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో దేవాదాయ శాఖకు చెందిన శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానము తాలూకు 37 ఎకరాల 24 సెంట్లు మాగాణి భూమికి బహిరంగ వేలం పాట నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి. నరసింహామూర్తి తెలిపారు. మంగళవారం పిట్టలవానిపాలెం మండలం చందోలు శ్రీ బండ్లమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ భూములకు కౌలు వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో గల శ్రీ లింగోద్భవస్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన భూములు సంగుపాలెం, కోడూరు, రాంభట్లవారిపాలెం, చందోలు గ్రామాలలో గల 37 ఎకరాల 24 సెంట్ల భూమికి కవులు బహిరంగ వేలం పాటకు 47 మంది హాజరై 31 మంది ప్రథమధరావత్ చెల్లించి పాటలులో పాల్గొన్నారని చెప్పారు. దేవాదాయ శాఖ బాపట్ల డివిజన్ ఇనస్పెక్టర్ ఎస్.కుమార్ బాబు పర్యవేక్షణలో ఈరోజు జరిపిన 37-24 భూమికి గాను గతములో రూ.7,71000 ఉండగా ప్రస్తుత కౌలు బహిరంగ వేలము ద్వారా 1,07000 పెరిగి రూ.8,78,000 ఆదాయం సమకూరినట్లుగా అయన తెలిపారు. ఈ పాటలో దేవాలయ సిబ్బంది కే.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, పి.విష్ణువర్ధన్, ఆలయ పూజారి గోపి రెడ్డి పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ సైతం పక్కన పెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్



తమిళనాడు,ప్రజాపాలన ప్రతినిధి : తన నివాసం నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి దారిలో ఓ మహిళా సమస్యను సోయా నా బండి ఆపి ఆమె సమస్యలు తెలుసుకుని తక్షణమే ఆమెకు సహాయం చేసిన తమిళనాడు సీఎం స్టాలిన్ తమిళనాడులో ముఖ్యమంత్రి స్టాలిన్ తన ఆఫీసుకు బయలుదేరుతుండగా గమనించిన ముఖ్యమంత్రి సెక్యూరిటీ ప్రోటోకాల్ సైతం పక్కన పెట్టి ఒక మహిళ రోడ్డుపై పేపర్ తో నిలుచున్నదని కార్ ఆపి మరి తన సమస్య ఎంటో తెలుసుకొని సంతకం కూడా చేశాడు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

## హ్యాండ్స్ ఆఫ్ కంఫాషన్ ఆధ్వర్యంలో హెూమ్ ఐసోలేషన్ కిడ్స్ పంపిణీ







నరసరావుపేట, జూన్ 15, ప్రజాపాలన ప్రతినిధి: నిరుపేదలకు కుటుంబాలకు కు హ్యాండ్స్ ఆఫ్ కంఫాషన్ ఆధ్వర్యంలో హెూమ్ ఐసోలేషన్ కిడ్స్, రోగనిరోధకశక్తిని పెంపొందించే పోషకాహారని పంపిణీ చేశారు. మంగళవారం ప్రకాష్ నగర్ లోని సమస్థ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి నరసరావుపేట తాసిల్దార్ రమణ నాయక్ , డిప్యూటీ తాసిల్దారు జి. దానియేలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నిరుపేదలకు తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ చేతుల మీదుగా పోషకాహారం కిడ్స్ ను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గా తాసిల్దార్ రమణ నాయక్ మాట్లాడుతూ కరోనా వలన అనేకమంది మధ్యతరగతి కుటుంబాలు కరోనా బారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దురదృష్టవశాత్తు కొంతమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. అనేకమంది భర్తలను, తల్లిదండ్రులను కోల్పోయారని అన్నారు. ఇలాంటి కష్ట కాలంలో స్వచ్ఛంద సేవా సంస్థ వారు ముందుకు వచ్చి పేదలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కరోనా బారిన పడకుండా ఉండటానికి ఇలాంటి పోషకాహారం చాలా మేలు చేస్తుందని అన్నారు. సమస్త డైరెక్టర్ని డైరెక్టర్ అభినందించారు. డిప్యూటీ తాసిల్దారు దానియేలు మాట్లాడుతూ హ్యాండ్స్ ఆఫ్ కంఫాషన్ సంస్థవారు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, కరోనా సమయంలో ప్రజలకు అవగాహన కల్పించడం ,కష్టకాలంలో ఉన్నవారిని గుర్తించే వారికి కావలసిన సేవలు అందించడం చాలా సంతోషకరం అని అన్నారు. వారికి రోగనిరోధకశక్తిని పెంపొందించే పోషకాహారం అందించడం చాలా విలువైనదని సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ సంస్థ సభ్యులను అభినందించారు. సంస్థ డైరెక్టర్ టి ఆనంద్ బెంజిమెన్ మాట్లాడుతూ గత సంవత్సరం కోవిడ్ సమయంలో అనేక మంది నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, మాస్కులు, శానిటైజర్స్, చిన్న పిల్లలకు పోషకాహారం పంపిణీ చేశామని తెలిపారు. కరోనా 2 వేవ్ లో కూడా ఎంతోమంది నిరుపేదలను ఇమ్మానుయేలు బాప్టిస్ట్ చర్చి వారు కూడా ఎంతో సహాయ సహకారాలు అందించాలని అన్నారు. కోవిడ్ వచ్చిన వారు కోవిడ్ వచ్చిన తర్వాత పోషకాహారం తీసుకోవాలని వారికి రోగనిరోధకశక్తిని పెంపొందించేందుకు అనేక రకమైన పోషకాహార లను సరుకులను అందజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సెక్రటరీ బంగారు బాబు, మేరీ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు..



గన్నవరం, జూన్15(ప్రజాపాలన) కృష్ణాజిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన శ్రీ. నివాస్ కృష్ణ జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు శీలం రంగారావు కలెక్టర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదంపాడు సర్పంచ్ సర్నాల గంగా రత్నం, రామవరప్పాడు సర్పంచ్.వరి శ్రీదేవి,పి. నైనవరం సర్పంచ్ బట్టా సోమయ్య తదితర సర్పంచులు పాల్గొన్నారు.

## గ్రామ వికాస్ పీస్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిత్యావసరాల పంపిణి




వేటపాలెం, జూన్ 15 (ప్రజాపాలన): మండల ఏరిది. లోని పార్వతిపురంలో గ్రామవికాస్ పీస్ ఫౌండేషన్ అధ్వర్యంలో మంగళవారం 117 యానాది కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రామన్నపేట సర్పంచ్ కుందేటి రమణ, కార్యదర్శి బెల్లంకొండ ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ ఎం జాకబ్ మాట్లాడుతూ ప్రస్తుత కోవిడ్ సెకండ్ వేవ్ లో కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న యానాదులకు నిత్యావసరాలు అందించామన్నారు. పనులు లేక, బయటకు వెళితే కరోన వస్తుందనే భయంతో, చేతిలో డబ్బులు కూడా లేని స్థితిలో అనేకమంది తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర వస్తువులతో పాటు కోవిడ్ రక్షణ కోసం శానిటైజర్, నాలుగు మాస్కులను ఇవ్వడం జరిగిందన్నారు. మా సంస్థ గత నాలుగు సంవత్సరాలుగా వీరికి అండగా ఉంటూ వారి యోగ క్షేమాలను గమనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస్ సంస్థ డైరెక్టర్ ఎం.జాకబ్, సిఈఓ బి.కాంతారావు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మద్దాలి ఇజ్రాయిల్, రేచల్ చెంచులక్ష్మి, పారిశుధ్య మెస్త్రి ప్రసన్న, ఏకుల చెన్నకేశవులు, చేవూరి శంకర్, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌలు కార్డుతో బహుళ ప్రయోజనాలు:ఎడిఏ



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:కౌలు రైతులు కౌలు కార్డులను పొందడం ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చునని పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ని హెచ్.తిరుమలాదేవి సూచించారు. మంగళవారం మండల పరిధి వెల్లలూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కౌలు కార్డు అవగాహనా సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు. ఇ-పంట నమోదు, ఇంపుట్ సబ్సిడీ, పంటల బీమా,పంట రుణాలు తదితర అంశాల గురించి తెలియజేసారు. అలాగే ఆర్బికే ద్వారా లభించే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు గురించి వివరించారు. సదస్సులో మండల వ్యవసాయ అధికారి ఆడంబాబు గ్రామ కౌలు రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయం చేసే ప్రతి రైతు పంట సాగు హక్కు పత్రాన్ని పొందాలి: తహశీల్దార్



వేటపాలెం, జూన్ 15 (ప్రజాపాలన): ప్రభుత్వం అందిస్తున్న పంట సాగు హక్కు పత్రాన్ని వ్యవసాయం చేసే ప్రతి రైతు పొందాలని వేటపాలెం తహశీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తపేట రైతు భరోసా కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పరంగా కౌలు రైతులు లబ్ది పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డు కలిగి ఉండాలన్నారు. సిసిఆర్సి కార్డుల ముఖ్య ఉద్దేశ్యం, వాటి వలన కలిగే ప్రయోజనాలు, లాభాల గురించి తెలిపారు. సిసిఆర్సి కార్డు వల్ల భూ యజమానికి ఎటువంటి నష్టం ఉండదన్నారు. కార్డ్ దారులు రైతు భరోసా కేంద్రాల నుంచి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు పొందవచ్చున్నారు. సిసిఆర్సి కార్డు కలిగిన కౌలు రైతులు రైతు భరోసా పథకానికి లబ్దిదారులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ కాశీవిశ్వనాథ్, విఆర్ఓ లు, విఎఎబి చైర్మన్ కటకం శ్రీనివాసరావు, విఎఎ రామారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాఎస్పీ సిద్ధార్థకౌశల్‌యే స్ఫూర్తి - ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు

- ఇంకొల్లు సిఐ గా పి.సుబ్బారావు పదవీ బాధ్యతల స్వీకరణ
- సామాజికసేవాదృక్పథం కలిగిన, మంచి మనసున్న సి.ఐ.సుబ్బారావు
- చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- ప్రజలు పోలీసులకు సహకరించాలి
- ఎస్పీ సిద్ధార్థకౌశల్ వలన పోలీసులపట్ల పెరిగిన గౌరవం




ఇంకొల్లు(ఒంగోలు) : ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి.సుబ్బారావు మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సీఐ సుబ్బారావు గతంలో ఒంగోలు రూరల్ సిఐ.గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం అక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ అల్తాఫ్ హుస్సేన్ రేంజ్ ఆఫీస కు బదిలీ అయ్యారు. ఇంకొల్లు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా, బాధ్యతలు స్వీకరించిన సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ, తన సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక శక్తుల ఆటకట్టిస్తామని ఈసందర్బంగా సుబ్బారావు తెలిపారు. చట్టాన్ని అతిక్రమించినవారు ఎంతటివారైనా,ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించేదిలేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పోలీస్ అధికారిగా బాధ్యతలు నిర్వహించే విషయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ తనకు స్ఫూర్తి అన్నారు. నేరాల నియంత్రణకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తగిన చర్యలు చేపడతామన్నారు.

- జిల్లాఎస్పీ సిద్ధార్థకౌశల్ నేతృత్వంలో,పోలీసుశాఖకు గౌరవంపెరిగిందని చెప్పేందుకు గర్వపడుతున్నా

ప్రకాశం జిల్లాఎస్పీ సిద్ధార్థకౌశల్ నేతృత్వంలో,పోలీసుశాఖ మరింత పోలీసుల పట్ల ప్రజలకు సదభిప్రాయం,మరింత గౌరవం పెరిగిందని చెప్పేందుకు గర్వపడుతున్నానన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగ పరచుకుని నేరాల నియంత్రణకు,పోలీసులకు ఉపయోగకరంగా ఉండేలా పలువినూత్నపదతులు ప్రవేశపెట్టి, దేశవ్యాప్తంగా అవార్డులు సైతంపొంది, ప్రకాశంజిల్లా పోలీసుశాఖకు గౌరవాన్ని తెచ్చిపెట్టిన,ఎస్పీ ఉన్న జిల్లాలో, సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేయడం నిజంగా గర్వంగా ఫీలవుతున్నానని, గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.

- ప్రజల సహకారంతోనే కరోనా మహమ్మారిని నియంత్రించగలం

నెలలకొద్ది కరోనా లాక్డౌన్ విధించుట వలన, ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడ్డారు. ప్రజలు ఇబ్బందులు గమనించిన ప్రభుత్వం, సానుకూలంగా స్పందించి కొంత సడలింపు ఇవ్వడం జరిగింది.ప్రజా సంక్షేమమే ప్రభుత్వం కోరేది, అందుకే ప్రభుత్వం పేర్కొన్న కరోనా నిబంధనలను పాటిస్తూ, ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉంది. కానీ కొందరు ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజల సహకారంతోనే కరోనా మహమ్మారిని నియంత్రించటం సాధ్యపడుతుంది.ఏదైనా తేడా వస్తే ప్రాణాలను హరిస్తుంది అన్న విషయాన్ని మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. కేవలం ప్రజా సంక్షేమం కోరి ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో మాత్రమే, ప్రభుత్వం సడలింపు ఇచ్చింది. పూర్తిస్థాయిలో కరోనా మహమ్మారి నియంత్రణ కాలేదు,కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

- సామాజికసేవాదృక్పథం కలిగిన, మంచి మనసున్న సి.ఐ.సుబ్బారావు,

ఒంగోలు రూరల్ సిఐ గా విధి నిర్వహణలో ఉన్న సమయంలో, సీఐ పందరబోయిన సుబ్బారావు, పేద విద్యార్థులకు విద్యాదానం,ఆకలిగా ఉన్నవారికి అన్నదానం, ఇబ్బందుల్లో ఉన్నవారికి ఆర్థికచేయూత, తదితర లెక్కలేనన్ని సామాజిక సేవాకార్యక్రమాలు చేసి,సాక్షాత్తూ భగవంతుని ప్రతిరూపంలా, తమకు చేయూతను అందించారని, ఒంగోలు రూరల్ పరిధిలోని ప్రజలు, సిఐ సుబ్బారావు సేవలను నేటికీ గుర్తుకు తెచ్చుకుంటూ వుంటారు.కరోనా కష్టకాలంలో చేసిన పలు సామాజిక సేవాకార్యక్రమాలు, ప్రజల ప్రశంశలను అందుకున్నాయి. రాత్రనకా,పగలనకా, ఎండనకావాననకా, నీతికి, నిజాయతీకి నిలువుటద్దంలా, విధినిర్వహణలో కఠినంగాను, పేద ప్రజలకు అండగాను, తనవంతు సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించే, సామాజికసేవాదృక్పథం కలిగిన, మంచి మనసున్న సి.ఐ.సుబ్బారావు, బాధ్యతలు స్వీకరించడంతో, ఇంకొల్లు సర్కిల్ పరిధిలోని, ఆయా పోలీస్ స్టేషన్లలో సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందజేయగలమన్న ఆత్మవిశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నారు.



## రైతులు సాగుకు సన్నద్ధం

బెల్లంకొండ: (ప్రజా పాలన) ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు దుక్కులు దున్నే పొలాలను సిద్ధం చేస్తున్నారు తొలకరి జల్లులు పడ గానే సాగు ప్రారంభించేందుకు అన్నదాతలు విత్తన సేకరణ లో నిమగ్నమయ్యారు ఈ మేరకు ఖారిఫ్ ప్రణాళికలను వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు తొలకరి జల్లులు కురుస్తున్న వర్షాన్ని వరి సాగు చేసే పొలాల్లో పచ్చిరొట్ట ఎరువు సాగు చేయాలని వ్యవసాయ శాఖ రైతులకు సూచిస్తుంది వర్షాలు మొదలు అవటంతో మండలంలో ఖరీఫ్ పంటలు సాగు రైతులు సంసిద్ధమవుతున్నారు గత ఏడాది పంటల సాగు ఆశాజనకంగా ఉంది సకాలంలో వర్షాలు కురవడం సాగర్ జలాశయంలో నీరు నిండడం తో వరి. పత్తి. మిరప. ప్రధాన పంటలు సాగయ్యాయి ఈ ఏడాది కూడా సకాలంలో వర్షాలు కురవాలని రైతులు వరుణుడికి పూజలు చేస్తున్నారు ఇప్పటికే రైతులు మినప నారు మడులను సిద్ధం చేస్తున్నారు పత్తి. మిరప. వేసే భూములను ట్రాక్టర్లతో చదును చేస్తున్నారు ముందస్తు ఖరీఫ్ పంటల సాగు మినుము. పెసర. పచ్చి రొట్టె పైర్లు వేయటానికి ఏర్పాటు చేస్తున్నారు గతేడాది మిర్చి కి వాతావరణం అనుకూలించింది ధరలు బాగుండడంతో ఈ ఏడాది మండలంలో మిరప సాగు పెరగవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు గత ఏడాది పత్తి దెబ్బతినడంతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గవచ్చు నని రైతులు భావిస్తున్నారు అధికారులు విత్తనాలపై ప్రధాన దృష్టి పెట్టాలని రైతులు కోరుతున్నారు గ్రామాల్లో వ్యవసాయ సదస్సులు నిర్వహించి పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు సబ్సిడీపై రైతులకు పచ్చి రొట్టె ఎరువు సాగుకు విత్తనాలు పంపిణీని వ్యవసాయ శాఖ చేపట్టింది రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయటం జరుగుతుంది పిల్లి పెసర. జనుము. జిలుగా విత్తనాలు సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు ఏది ఏమైనప్పటికీ బ్యాంకుల్లో సకాలంలో రైతులకు రుణాలు మంజూరు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

# 1998- డి.ఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేసిన డి.యస్.సి.98 నిరుద్యోగులు



చీరాల(ఒంగోలు) : గత 23 సం.లుగా 1998 డి.ఎస్సీ అభ్యర్థులు ఉద్యోగాల కోసం పోరాడుతున్నాం. ప్రస్తుతం సి.ఎం. వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కూడా పాదయాత్రలో మన ప్రభుత్వం వస్తుంది, రాగానే మీకు ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేస్తాను అని హామి యిచ్చి ఉన్నారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి కూడా,మాకు ఉద్యోగాలు కల్పించాలనే భావనతో, కొంత కాలం విధ్యావాలంటీర్లగా నియమించి, తరువాత శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి అని ఆలోచించారు. కాని ఆయన అకాల మరణం పొందారు. అది మాకు తీవ వ్యధను మిగిలింది. గత ప్రభుత్వం కూడా యమ్.యల్.సి. కమిటీ వేసింది.ఆ కమిటీ కూడా వీరికి అన్యాయం జరిగింది అని వీరికి, యమ్.టి.యస్. పద్ధతిలో 4534 మందికి ఉద్యోగాలు ఇవ్వాలి అని నిర్ణయించింది. తర్వాత 2019 ఎన్నికలు రావటం వల్ల అది జాప్యం జరిగింది. అప్పుడు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో మాకు ఉద్యోగాలు ఇస్తానని హామి యిచ్చి, అసలు హామీనే ఇవ్వని 2008డి.యస్.సి.వారికి ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నారు. అంతే కాకుండా సి.యం.అనేక పథకాలు పెట్టి పజలందరికి న్యాయం చేస్తున్నారు.మేము గత 23 సం।।లుగా ప్రైవేటు స్కూల్స్ లో పని చేసుకొంటూ మా కుటుంబాలను అతి దారుణమైన ఆర్థిక ఇబ్బందులతో గడుపుచూ ఉండగా కరోనా వల్ల ఆ ఉద్యోగాలు కూడా పోయినవి.కొంత మంది ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తీవ్ర మనస్తాపంతో, మరికొంత మంది కరోనా వలన మరణించారు. ప్రస్తుత రాష్ట్ర మొత్తం మీద 3000 మంది అభ్యర్థులు మిగిలారు. వారు కూడా 5,6 సం?లలో పదవీ విరమణ వయస్సుకు వచ్చారు. కావున మా యందు దయఉంచి 2008 డి.యస్.సి.వారితోపాటుగా,మాకు కూడా యమ్.టి.యస్.పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవలసినదిగా గడియార స్తంభం సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి డి.యస్.సి.98 నిరుద్యోగులు వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కబీర్, హుస్నా రా భాను, ఎన్ వి రత్నం, చిన్న, ఆలీ, యుటిఎఫ్‌నాయకులు షేక్ జానీభాష, ఎం.రాజేష్ మరియుయుయు.వి జనవిజ్ఞాన రాష్ట్రఉపాధ్యక్షులు కుర్ర రామారావు పాల్గొన్నారు.

## పెంచిన పన్నులు తగ్గించాలని ధర్నా



పొన్నూరు, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన పన్నులు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్ లోని సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ, సీపీఐ ఎమ్మెల్,కాంగ్రెస్, ముస్లిం లీగ్ పార్టీలు ఈ ధర్నా లో పాల్గొన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు ధర్నా నుద్దేశించి మాట్లాడుతూ ఆస్తివిలువ ఆధారిత ఆస్తిపన్ను, చెత్త పన్ను నీతిపన్నులను ప్రభుత్వం విపరీతంగా పెంచుకుంటూ పోతోందని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చే ముందు తాము ఎలాంటి పన్నులు వేయబోమని హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు ఎర వేసి మరోప్రక్క ప్రభుత్వం ప్రజలపై విపరీతంగా పన్నుల భారాన్ని మోపుతుందన్నారు.ధర్నా కు అధ్యక్షత వహించిన సీపీఐ ఎమ్మెల్ నాయకులు గోగినేని పరుసురామయ్య మాట్లాడుతూ పెంచిన పన్నులు తగ్గించక పోతే ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇంకా ధర్నా లో పాల్గొన్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నాయకులు జోసఫ్, అల్తాఫ్,సీపీఐ నాయకుడు దేవరకొండ శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు.

## కర్ఫ్యూ సమయంలో బయటకు వస్తే వాహనాలు సీజ్: ఎస్ఐ



వేటపాలెం, జూన్ 15 (ప్రజాపాలన): కరోన కర్ఫ్యూ సమయంలో అనవసరంగా బయటకు వస్తే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ హెచ్చరించారు. మంగళవారం గ్రామంలోని గడియార స్థంభం సెంటర్ లో ఆయన కర్ఫ్యూను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పని పాట లేకుండా బయట తిరుగుతున్న పలు వాహనాలను సీజ్ చేశారు. వారికి అపరాధరుసుము విధించారు. జిల్లా ఎస్పి సిద్ధార్ కౌసిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. రెండవ దశ కరోనా నేపథ్యంలో ప్రజలందరూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కరోన కట్టడికి సహకరించాలన్నారు. కరోనా కట్టడికి ప్రభుత్వం విధించిన కర్ఫ్యూను ప్రతి ఒక్కరూ పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ముగ్గురు మావోయిస్టు కొరియర్లు అరెస్ట్

చింతూరు, జూన్ 15: మావోయిస్టులకు డబ్బు చేరవేసే క్రమంలో ముగ్గురు వ్యక్తులు పోలీసులకు చిక్కారని చింతూరు డీఎస్పీ ఖాదర్ బాషా తెలిపారు. చింతూరు మండలం గొర్రెలగూడెం కూడలి వద్ద చింతూరు పోలీసులు తనిఖీ చేపట్టారు. కూనవరం మండలం వైపునుంచి రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. కొద్దికాలంగా వీరు మావోయి స్టులకు కొరియర్లుగా వ్యవహరిస్తున్నట్టు నిర్ధారించారు. ఛత్తీస్‌గడ్‌లోని కుంట ఏరియా కమిటీ, కిష్టారం ఏరియా కమిటీ మావోయిస్టు దళం సూచనల మేరకు బీడీ ఆకు కాంట్రాక్టరు నుంచి రూ.9.93 లక్షలు వసూలు చేశారు. ఈ మొత్తాన్ని దళాలకు చేరవేసే క్రమంలో పట్టుబడ్డారు.

# జీవీఎల్ కు మంత్రి పదవి..?

గుంటూరు, జూన్ 15, :రాష్ట్ర బీజేపీ నేతల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. త్వరలోనే ఏపీ నుంచి కీలక బీజేపీ నేతకు.. కేంద్ర కేబినెట్ లో చోటు కల్పిస్తారని.. ఆయన ప్రకాశం జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావేనని ప్రచారం జరుగుతుండడం గమనార్హం. ఇప్పటికిప్పుడు జీవీఎల్ నరసింహారావు పై ఇలా ప్రచారం సాగడానికి రీజనేంటి ? అనేది కూడా ఆసక్తిగా ఉంది. విషయంలోకి వెళ్తే.. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో 2019లో రెండోసారి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ఎన్డీయే, రెండేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేసుకుంది.ఈ రెండేళ్లలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. స్వపక్ష, మిత్రపక్ష నేతల మరణాలు, దూరమైన మిత్రుల కారణంగా కేబినెట్ లో ఖాళీలు ఏర్పడ్డాయి. కోవిడ్ తొలి వేవ్‌లో కేంద్ర మంత్రిగా ఉన్న సురేశ్ అంగడి చనిపోగా, అనారోగ్య కారణాలతో మిత్రపక్షం లోక్‌జనశక్తి (ఎల్జేపీ) అధినేత రామ్‌విలాస్ పాశ్వాన్ మృతి చెందారు. బీజేపీతో విబేధాల కారణంగా శివసేన తొలుత దూరమవగా, గతేడాది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ చిరకాల మిత్రపక్షం శిరోమణి అకాలీదళ్ కూడా దూరమైంది. దీంతో మంత్రి పీఠాలు ఖాళీ అయ్యాయి.ఈ క్రమంలో త్వరలోనే అంటే.. మరో నెల రోజుల్లో కేంద్ర కేబినెట్‌ను ప్రక్షాళన చేస్తారని ఢిల్లీ వర్గాల నుంచి సమాచారం ఉంది. దీంతో ఏపీ బీజేపీ నేతలు కూడా ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు కేంద్ర కేబినెట్ లో ఏపీకి చోటు దక్కలేదు. దీంతో రాష్ట్రానికి ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ఇంటి కోడలైన నిర్మల సీతారామన్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పటికీ, ఆమె కర్నాటక నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.లోక్‌సభ ఎన్నికల్లో పొరుగునే ఉన్న తెలంగాణలో 4 సీట్లు గెలుపొందిన బీజేపీ, ఏపీలో మాత్రం ఒక్క సీటునూ గెలుచుకోలేక పోయింది. ఈ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుజనా చౌదరి, సీఎం రమేశ్, టీజీ వెంకటేశ్ నేరుగా బీజేపీ నుంచి గెలుపొందినవారేమీ కాదు. అయితే ఈసారి విస్తరణలో ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కొత్తవారికి కేబినెట్ లో చోటు కల్పిస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఈ పరిస్థితుల్లో ఏపీ నుంచి మంత్రయ్యే అవకాశం ఎవరికి ఉందనే చర్చ ఊపందుకుంది. ఆంధ్రప్రదేశ్ కి చెందినప్పటికీ, ఉత్తర్ ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న జీవీఎల్ నరసింహారావుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొందరు నేతలు విశ్లేషిస్తున్నారు. ఇక, ఈ నేపథ్యంలోనే ఇటీవల కాలంలో జీవీఎల్ నరసింహారావు రాజకీయంగా పుంజుకుంటున్నారు. ఏపీలో పార్టీ తరపున ఎప్పటి నుంచో వాయిస్ వినిపిస్తున్నారు. ఈ సమీకరణల నేపథ్యంలో జీవీఎల్ కు మంత్రి పదవిపై ధీమా వచ్చిందని ఏపీ బీజేపీలో చర్చ నడుస్తోంది. మరి ఆయన ఆశలు ఎంత వరకు నెరవేరతాయో ? చూడాలి.

## ప్రజాసమస్యల పై వార్డుల్లో పాదయాత్ర



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక నిడుబ్రోలు లోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మంగళవారం పాదయాత్ర చేసి ప్రజలనుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 24 వ వార్డులో ఇంటింటికి తిరిగి ఆయా గృహాల వారితో మాట్లాడారు. ముఖ్యంగా త్రాగునీరు, డ్రెయినేజ్,పారిశుద్ధ్య పనులు, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరాతీశారు. ఈ పర్యటన లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, డి.ఇ. ఆకుల శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీపతి తదితరులు ఉన్నారు. వార్డుల్లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

## వాసవి క్లబ్ వేటపాలెం అధ్వర్యంలో అల్పాహార పంపిణీ



వేటపాలెం, జూన్ 15 (ప్రజాపాలన): వాసవి క్లబ్ వేటపాలెం అధ్వర్యంలో మంగళవారం వేటపాలెం రైల్వే స్టేషన్ వద్ద యాచకులకు, అనాధలకు, నిరుపేదలకు అల్పాహార ప్యాకెట్ ల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ తాతా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పూర్వ సెక్రటరీ జవ్వాజి సత్యనారాయణ 66వ పుట్టినరోజు సందర్భంగా అల్పాహారం పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు వల్లంపట్ల రామలింగ స్వామి, పొన్నూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సక్సెస్ ఫుల్ అగ్రదర్శకుడికి శుభాకాంక్షల వెల్లువ..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న స్టార్ డైరెక్టర్ కొరటాల శివ. సినీరచయితగా కెరీర్ ప్రారంభించిన కొరటాల మిర్చి సినిమాతో దర్శకుడుగా మారాడు. ఫస్ట్ సినిమానే బ్లాక్ బస్టర్ అయ్యేసరికి ఒక్కసారిగా రైటర్ శివ కాస్తా పూర్తిగా డైరెక్టర్ శివ అనిపించుకున్నాడు. ఆ వెంటనే సూపర్ స్టార్ మహేష్ బాబుతో శ్రీమంతుడు అనే సినిమా తెరకెక్కించాడు. సెకండ్ మూవీ కూడా సూపర్ సక్సెస్ అందుకోవడమే కాకుండా వసూళ్లు కూడా బాగానే రాబట్టింది. అనంతరం యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో 'జనతా గ్యారేజ్' సినిమా చేసాడు. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావడంతో హ్యాట్రిక్ హిట్స్ దర్శకుడు అనిపించుకున్నాడు. దర్శకుడుగా కెరీర్ మొదలయ్యాక వరుసగా హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ కొట్టాలంటే ఖచ్చితంగా ఎంతో కృషి - సరైన కంటెంట్ ఉండాలి. మరి హ్యాట్రిక్ తోనే ఆగిపోయాడా అంటే అదికూడా కాదు. మహేష్ బాబును ముఖ్యమంత్రిగా పెట్టి ఓ సినిమా చేసాడు. ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద సూపర్ సక్సెస్ నమోదు చేసింది. దర్శకుడుగా ఇన్నేళ్ల కెరీర్ లో కొరటాల తీసిన సినిమాలు 4. కానీ ఆ నాలుగు సినిమాలు ఎంత టాలీవుడ్ ఇండస్ట్రీలో చూపించిన ఇంపాక్ట్ మాత్రం మాములుగా లేదు. అందుకే ఇప్పుడు కొరటాలతో ఏ హీరో అయినా సినిమా చేసేందుకు రెడీ అంటున్నారు. ప్రస్తుతం కొరటాల మెగాస్టార్ హీరోగా ఆచార్య సినిమా రూపొందిస్తున్నాడు. సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ప్రస్తుతం కొరటాల పుట్టినరోజు కావడంతో టాలీవుడ్ సెలబ్రిటీలు అందరూ కొరటాలకు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొరటాల తదుపరి సినిమా కూడా ఎన్టీఆర్ తోనే చేయనున్నాడు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ట్విట్టర్ వేదికగా కొరటాల శివకు బర్త్ డే విషెస్ తెలిపాడు. అదికూడా అచ్చమైన తెలుగులో చెప్పడం విశేషం. "స్నేహానికి విలువ ఇచ్చే వ్యక్తిత్వం అరుదు. అటువంటి అరుదైన స్నేహితుడు సన్నిహితుడు అయిన కొరటాల శివ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు" అంటూ ఎన్టీఆర్ తన ప్రేమను బయట పెట్టేశాడు. అలాగే ఎన్టీఆర్ తో పలువురు హీరోలు - ప్రొడక్షన్ హౌసెస్ కూడా విషెస్ తెలిపాయి. సాయిధరమ్ తేజ్ - రాంచరణ్ లతో పాటు ప్రముఖ ప్రొడ్యూసర్స్ కూడా కొరటాలకు శుభకాంక్షలు చెప్పారు. ప్రస్తుతం ఆచార్యతో పాటు ఎన్టీఆర్ సినిమా కోసం స్క్రిప్ట్ రెడీ చేస్తున్నాడు.



## కట్టప్ప ఏమైపోయారు..? కనిపించరేం..?

'బాహుబలి' సినిమా వచ్చిన తరువాత అందరి నోట ఎక్కువగా వినిపించిన పేరు 'కట్టప్ప'. చిన్నపిల్లల దగ్గర నుంచి ఈ పాత్ర అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది. సత్యరాజ్ ను ఎక్కడ చూసినా 'కట్టప్ప' అంటూనే పిల్లలు గుర్తుపడుతున్నారంటే ఆ పాత్ర వాళ్లని ఎంతగా ప్రభావితం చేసిందో అర్థం చేసుకోవచ్చు. తమిళంలో సత్యరాజ్ సీనియర్ స్టార్ హీరో. అనువాద చిత్రాల ద్వారా ఆయన నిన్నటి తరం ప్రేక్షకులకు తెలుసు. కానీ 'బాహుబలి'తోనే ఆయన ఈ తరం ప్రేక్షకులకు బాగా తెలిశారు. తెలుగులో 'మిర్చి' తరువాత ఆయనకి ఈ పాత్ర తగలడం నిజంగా అదృష్టం.'కట్టప్ప' పాత్ర తీసుకొచ్చిన క్రేజ్ తో సత్యరాజ్ కి తెలుగు నుంచి వరుస అవకాశాలు వెళ్లాయి. 'జెర్సీ' .. 'ప్రతిరోజూ పండగే' సినిమాల్లో ఆయనకి మంచి పాత్రలు పడ్డాయి. 'ప్రతిరోజూ పండగే' సినిమాలో కథ అంతా కూడా ఆయన పాత్రను కేంద్రంగా చేసుకుని నడుస్తుంది. ఈ సినిమాలో ఆయన పోషించిన రఘురామయ్య పాత్ర ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. ఈ సినిమా తరువాత కరోనా అనేది కాలు పెట్టడంతో సినిమాల నిర్మాణాలు .. విడుదల కార్యక్రమాలు అన్నీ ఆగిపోయాయి. లాక్ డౌన్ సమయానికి చాలామంది ఆర్టిస్టులు చాలా సినిమాలను ఒప్పేసుకుని ఉన్నారు. కానీ సత్యరాజ్ పేరు మాత్రం ఎక్కువ సినిమాల్లో కనిపించలేదు. లాక్ డౌన్ తరువాత మొదలైన సినిమాల్లో కూడా ఆయన పేరు వినిపించలేదు. ఇక త్వరలో ఆయన చేయనున్న సినిమాల్లో తెలుగు నుంచి ఒకటే ఉంది .. అదే 'పక్కా కమర్షియల్'. మారుతి దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో సత్యరాజ్ ఒక కీలకమైన పాత్రను పోషించనున్నారు. తమిళ సినిమాలు మాత్రం ఓ అరడజను వరకూ ఆయన చేతిలో ఉన్నాయి. తమిళంలో బిజీగా ఉండటం వలన సత్యరాజ్ తెలుగు సినిమాలను తగ్గించారా? లేదంటే తెలుగు నుంచి ఆయనకి అవకాశాలు వెళ్లడం లేదా? అనేదే అర్థం కావడం లేదు.

## 'దారే లేదా' అంటున్న నాని..!

నేచురల్ స్టార్ నాని ఇటీవల ట్వీట్ చేస్తూ ఫ్రంట్ లైన్ వర్కర్స్ కోసం మన హీరోల కోసం.. త్వరలో సంథింగ్ స్పెషల్ తో రాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'సంథింగ్ స్పెషల్' ఎంటనేది నాని చెప్పనప్పటికీ.. కరోనా విపత్కర పరిస్థితుల్లో అమూల్యమైన సేవలు అందిస్తున్న డాక్టర్స్ - హెల్త్ వర్కర్స్ కోసం మ్యూజిక్ వీడియోతో వస్తున్నాడని అర్థం అయింది. ఈ నేపథ్యంలో తాజాగా నాని ట్విట్టర్ వేదికగా ఆ స్పెషల్ ఏంటో వెల్లడించారు. "దారే లేదా" అనే ఓ ప్రత్యేకమైన వీడియో సాంగ్ ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. "నాకు ఒక ఆలోచన వచ్చింది. అది ఇప్పుడు నిజమైంది. మన హీరోల కోసం ఇదొక ప్రత్యేక పాట" అని పేర్కొన్నారు.నాని 'వాల్ పోస్టర్ సినిమా' సమర్పణలో చాయ్ బిస్కెట్ సహకారంతో "దారే లేదా" సాంగ్ ను రూపొందించారు. త్వరలోనే లహరి మ్యూజిక్ ద్వారా తెలుగు తమిళ భాషల్లో ఈ పాట రిలీజ్ కానుంది. ఇందులో 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' సినిమాలో జోడీగా నటించిన టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ - రూప కొడువయూర్ ఇందులో యాక్ట్ చేశారు. నాని నిర్మిస్తున్న 'మీట్ క్యూట్' చిత్రానికి సంగీతం సమకూరుస్తున్న విజయ్ బుల్గానిన్.. 'దారే లేదా' పాటకు ట్యూన్ కంపోజ్ చేశారు. తమిళ వెర్షన్ కు మదన్ కార్కి సాహిత్యం అందించగా.. తెలుగులో కె.కె(కృష్ణకాంత్) లిరిక్స్ రాశారు. కరోనా పాండమిక్ సమయంలో అవిరామంగా సేవలు అందిస్తున్న ఫ్రంట్ లైన్ వర్కర్స్ కోసం 'దారే లేదా' మ్యూజిక్ వీడియోతో వస్తున్న నాని కి ప్రశంసలు దక్కుతున్నాయి.




## 'వి' సినిమా తరహాలోనే 'వకీల్ సాబ్'



గత ఏడాది లాక్ డౌన్ కారణంగా దిల్ రాజు 'వి' సినిమాను డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేసిన విషయం తెల్సిందే. థియేటర్లు లేని సమయంలో వి ను ఓటీటీ ద్వారా విడుదల చేసిన దిల్ రాజు ఆ తర్వాత మళ్లీ లాక్ డౌన్ ఎత్తి వేసి థియేటర్లు పునః ప్రారంభించిన తర్వాత రీ రిలీజ్ చేశాడు. ఓటీటీ లో వచ్చిన తర్వాత 'వి' ను థియేటర్లలో చూసేందుకు జనాలు పెద్దగా ఆసక్తి చూపించలేదు. వారం పది రోజులు కొన్ని థియేటర్లలో నాని వి తో సందడి చేసి వెళ్లి పోయాడు. ఇప్పుడు వి తరహాలోనే వకీల్ సాబ్ ను రీ రిలీజ్ చేసేందుకు దిల్ రాజు ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.వకీల్ సాబ్ సినిమా విడుదల అయిన వెంటనే సెకండ్ వేవ్ వల్ల థియేటర్లకు జనాలు రాలేదు... కరోనా భయం వల్ల వకీల్ సాబ్ మొదటి వారం రోజులు మినహా మళ్లీ ఎవరు చూసేందుకు ముందుకు రాలేదు. దాంతో సినిమా ను ఓటీటీ ద్వారా విడుదల చేయడం జరిగింది. సినిమా ను ఓటీటీలో చాలా మందే చూశారు. అయినా కూడా మళ్లీ ఏకంగా 300 స్క్రీన్స్ లో ఈ సినిమా ను రీ రిలీజ్ చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. వకీల్ సాబ్ సినిమా ను రీ రిలీజ్ చేసినా కూడా తప్పకుండా అభిమానులు ప్రేక్షకులు చూస్తారనే నమ్మకంను ఆయన వ్యక్తం చేస్తున్నాడట.కరోనా సెకండ్ వేవ్ కాస్త తగ్గుముకం పట్టింది. దాంతో తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు మళ్లీ సాదారణ స్థితికి వస్తున్నాయి. దాంతో మళ్లీ సినిమా థియేటర్ల వద్ద సందడి వాతావరణం మొదలు అవ్వబోతుంది. ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల ఆరంభంలో థియేటర్ల తాళాలు ఓపెన్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. మొదట 50 శాతం ఆక్యుపెన్సీతో ఓకే చెప్పే అవకాశం ఉంది. అయినా కూడా వకీల్ సాబ్ ను వెంటనే 300 స్క్రీన్స్ లో విడుదల చేయాలని భావిస్తున్నారు. మరి దిల్ రాజు ప్రయత్నం ఎంత వరకు వర్కౌట్ అయ్యేను చూడాలి.

## 'లైగర్' చిత్రంలో మైక్ టైసన్..?

డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ - సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ "లైగర్". 'సాలా క్రాస్ బ్రీడ్' అనేది దీనికి ట్యాగ్ లైన్. మార్షల్ ఆర్ట్స్ కథాంశంతో హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. దీని కోసం జాకీచాన్ చిత్రాలకు వర్క్ చేసిన ప్రముఖ హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ సారథ్యంలో స్పెషల్ యాక్షన్ ఎపిసోడ్స్ డిజైన్ చేస్తున్నారు. హీరో విజయ్ కూడా ఈ సినిమా కోసం మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ తీసుకున్నారు. అయితే ఇప్పుడు ఈ చిత్రంలో ప్రపంచ ప్రఖ్యాత బాక్సర్ మైక్ టైసన్ కనిపించబోతున్నారని వార్తలు వస్తున్నాయి. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే మైక్ టైసన్ ఓ సంచలనం. అప్పటివరకు ఏ బాక్సర్ సాధించని ఎన్నో రికార్డును సృష్టించాడు. అయితే 1997లో ఆవేశంతో తోటి బాక్సర్ హోలీఫీల్డ్ చెవి కొరికి బాక్సింగ్ నుంచి సస్పెండ్ చేయబడ్డాడు. బాక్సింగ్ చరిత్రలో సెన్సేషనల్ గా మిగిలిపోయిన టైసన్ ను.. యంగ్ సెన్సేషన్ విజయ్ నటించే 'లైగర్' చిత్రంలో నటింపజేయాలని చూస్తున్నారని ఆ మధ్య వార్తలు వచ్చాయి. ఏడాదిన్నర క్రితమే కరణ్ జోహార్ బృందం టైసన్ ను సంప్రదించగా.. ఇప్పుడు ఓకే చెప్పినట్లు టాక్ వినిపిస్తోంది. ఇకపోతే 'లైగర్' సినిమాకు సంబంధించిన మేజర్ షెడ్యూల్ షూటింగ్ అమెరికా లో ప్లాన్ చేసుకున్నారు. విదేశీ బాక్సర్స్ తో పాటుగా విజయ్ పాల్గొనే క్లైమాక్స్ సీన్స్ ని కూడా అక్కడే షూట్ చేయాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు అమెరికా షెడ్యూల్ పై క్లారిటీ లేకుండా పోయింది. హైదరాబాద్ లేదా ముంబై లలో సెట్స్ వేసి షూట్ చేస్తారని అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో



మైక్ టైసన్ ను ఇండియా రావడానికి ఒప్పిస్తారా లేక ఎలాగోలా ఫారిన్ షెడ్యూల్ ప్లాన్ చేసుకుంటారా అనేది చూడాలి. ఏదేమైనా పూరీ జగన్నాథ్ - విజయ్ దేవరకొండ కలిసి చేస్తున్న ఫస్ట్ పాన్ ఇండియా మూవీ 'లైగర్' లో మైక్ టైసన్ నటిస్తే మాత్రం భారీ హైప్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది.

### బాలీవుడ్ డెబ్యూకి తేదీలు కేటాయించాడు

కింగ్ నాగార్జున బాలీవుడ్ లో పలు చిత్రాల్లో నటించారు. అమితాబ్ తో కలిసి ఖుదాగవా అనే చిత్రంలోనూ నటించారు. శివ- ద్రోహి-అగ్ని వర్ష-లాక్ కార్గిల్ వంటి చిత్రాల్లో నాగార్జున నటించారు. ప్రస్తుతం రణబీర్ కపూర్- ఆలియా జంటగా నటిస్తున్న బ్రహ్మాస్త్రలోనూ ఓ కీలక పాత్రను పోషించారు. ఇక కింగ్ 60 ప్లస్ ఏజ్ లోనూ వరుస సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.ఇక ఇదే సందర్భంలో నాగార్జున వారసుడు నాగచైతన్య హిందీ డెబ్యూ గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. అతడు మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ నటిస్తున్న లాల్ సింగ్ చద్దాలో ఓ కీలక పాత్రను పోషిస్తున్నాడు. సెకండ్ వేవ్ రాకపోయి ఉంటే చై ఈపాటికే సెట్స్ లో చేరాల్సింది. ఆలస్యమైనా తాజా సమాచారం మేరకు అతడు కార్గిల్ షెడ్యూల్ లో జాయిన్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ప్రస్తుతం చిత్రబృందం ముంబైలో కీలక భాగాన్ని చిత్రీకరిస్తోంది. తదుపరి షెడ్యూల్ కార్గిల్ ప్రాంతంలో కొనసాగుతుంది. నాగ చైతన్య కార్గిల్ షెడ్యూల్ లో చేరతారు. చైతూ ఇప్పటికే ప్రాజెక్ట్ కోసం తన తేదీలను కేటాయించాడు.

## తెలుగులో మిల్కీబ్యూటీ హోస్ట్ గా క్రేజీ రియాలిటీ షో..!



ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయినటువంటి రియాలిటీ షోలు ఇప్పుడు ఇండియాలో కూడా మొదలవుతున్నాయి. విదేశాల్లో సక్సెస్ అయిన రియాలిటీ గేమ్ షోలను ఇండియాలో ఇక్కడి నేటివిటికి తగ్గట్టుగా మార్పులు చేసి కంటిన్యూ చేస్తున్నారు. అలా విదేశాల నుండి స్ఫూర్తి పొంది ఇండియాలో ప్రసారం చేస్తున్నవే 'కౌన్ బనేగా కరోడ్ పతి'(తెలుగులో మీలో ఎవరు కోటీశ్వరులు) - బిగ్ బాస్.. ఇవి ఆల్రెడీ ఇండియా వ్యాప్తంగా పాపులర్ అయినవే. కానీ ఇదివరకు హిందీ వరకే పరిమితం అయినటువంటి ఈ ప్రోగ్రాంస్ అన్ని ప్రస్తుతం ఒక్కొక్కటిగా లోకల్ లాంగ్వేజెస్ లో అందుబాటులోకి తీసుకొస్తున్నారు.తాజాగా మరో క్రేజీ రియాలిటీ గేమ్ షో తెలుగులో ప్రసారం కాబోతుంది. అదికూడా ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయ్యిందే. అంతేగాక ముప్పై సంవత్సరాల నుండి వివిధ దేశాల్లో విజయవంతంగా రన్ అవుతోంది. అలాగే పదేళ్లుగా ఇండియాలో కొనసాగుతుంది. అదేంటంటే.. మాస్టర్ చెఫ్ ఇండియా. కానీ కేవలం స్టార్ ప్లస్ ఛానల్లో అదికూడా హిందీ భాషలో మాత్రమే. అయితే ఇప్పుడు ఈ మాస్టర్ చెఫ్ టడియా తెలుగులో ప్రారంభం కాబోతుంది. దీనికి సంబంధించి ఆల్రెడీ ఏర్పాట్లు కూడా వేగవంతంగా జరుపుతు న్నారు జెమినీ ఛానల్ యాజమా న్యం. అయితే ఈ క్రేజీ కుకింగ్ గేమ్ షోను నడిపించేందుకు ఓ హోస్ట్ కావాలి కదా.. మొన్నటి వరకు పలువురి పేర్లు వినిపిం చాయి. కానీ ఆఖరికి తెలుగు హోస్ట్ గా మాత్రం మిల్కీబ్యూటీ తమన్నా ఎంపిక అయినట్లు తెలుస్తుంది. ఈ మాస్టర్ చెఫ్ తెలుగుతో పాటు తమిళ కన్నడ మలయాళం భాషల్లో కూడా ప్రారంభం అవుతోంది. కానీ వాటన్నిటికీ మేల్ హోస్ట్ సెలెక్ట్ కాగా తెలుగులో మాత్రం ఫిమేల్ బ్యూటీ తమన్నా సెలెక్ట్ అవ్వడంతో షో పై మరింత ఆసక్తి పెరుగుతోంది. వచ్చే నెలలోనే ఈ గేమ్ షో షూటింగ్ లో పాల్గొనబోతుంది అమ్మడు. ఆల్రెడీ షోకు సంబంధించి పార్టిసిపేట్స్ ఆడిషన్స్ కూడా జరుగుతున్నాయని సమాచారం. ప్రస్తుతం తమన్నా నుండి సీటీమార్ మూవీ రిలీజ్ కాబోతుంది. అలాగే మాస్ట్రో సినిమాలో బోల్డ్ రోల్ చేస్తోంది తమన్నా. చూడాలి మరి మిల్కీబ్యూటీ హోస్ట్ గా సక్సెస్ అవుతుందేమో!




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com